TEL : T/TG/2024/0814

# మన వెలుగు

ప్రతి వార్త ప్రజల వైపు     తెలుగు దినపత్రిక

MANA VELUGU TELUGU DAILY

## విలేఖరులు కావలెను...

మన వెలుగు తెలుగు దినపత్రికకు
ఆంధ్రప్రదేశ్, తెలంగాణ లోని అన్ని జిల్లాల వారిగా స్టాఫ్ రిపోర్టర్లు
మరియు నియోజకవర్గ,మండలవారిగా విలేఖరులు కావలెను,
తెలుగు భాష మీద కనీస అవగాహన కలిగివుండి, వార్తలు
రాయగలిగిన వారికి ప్రాధాన్యత ఇవ్వబడును..
మరిన్ని వివరాలకు సంప్రదించండి...

నెట్ వర్క్ ఇంచార్జి సెల్ : 9533397954

సంపుటి : 01 సంచిక : 254 | మంగళవారం మే 20 2025 | పబ్లిషర్ హైదరాబాద్ | పేజీలు 5 | వెల-5

# 'కోటిమంది మహిళలను కోటీశ్వరుల్ని చేయడమే లక్ష్యం'



నాగర్ కర్నూల్:
మాచారం, పాలమూరు ప్రాంతాలంటే తనకు ఎంతో ఇష్టమే కాకుండా ఎంతో గౌరవం కూడా అని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. నాగర్‌కర్నూల్ జిల్లా అమ్రాబాద్ మండలం మాచారంలో 'ఇందిర సౌర గిరి జల వికాసం' పథకాన్ని ప్రారంభించిన సీఎం రేవంత్.. ఆపై ప్రసంగించారు.'ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేసి ఆదర్శంగా నిలబెడతాం. పాలమూరు బిడ్డల చెమటతోనే ప్రాజెక్టుల నిర్మాణం జరిగింది. గిరిజనుల కోసం ప్రత్యేక పథకాలు తీసుకొచ్చిన ఘనత కాంగ్రెస్ది. అచ్చంపేటలో ప్రతిరైతుకు సోలార్ విద్యుత్ అందించి తీరుతాం.సోలార్ విద్యుత్ అందించడ మే కాదు.. ఆదాయం వచ్చేలా చేస్తాం. రుణమాఫీ చేశాం.. వడ్లకు బోనస్ ఇస్తున్నాం. వరి వేసుకుంటే ఉరేనన్న దొర మాత్రం వరి వేసి అమ్ముకున్నారు. ట్మరైతుల కోసం ఇప్పటివరకూ రూ. 60 వేల కోట్లు ఖర్చు చేశాం. 50 లక్షల పేద కుటుంబాలకు ఉచిత విద్యుత్ ఇస్తున్నాం. మహిళలే ఆర్టీసీ బస్సులు అద్దెకు తిప్పుకునేలా చేశాం.మహిళా సంఘాలకు పెట్రోల్ బంకులకు యజమానులను చేశాం. 2029లోపు కోటిమంది మహిళలను కోటీశ్వరులను చేస్తాం' అని సీఎం రేవంత్ పేర్కొన్నారు.

## కాళేశ్వరం ఆనకట్టల విచారణ కమిషన్ గడువు పొడిగింపు



హైదరాబాద్:
కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంలో జరిగిన అవకతవకలపై ఏర్పాటు చేసిన జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ గడువును రాష్ట్ర ప్రభుత్వం పొడిగించింది. మరో రెండు నెలలపాటు గడువు పొడిగిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. జులై నెలాఖరు వరకు గడువు పెంచుతున్నట్లు పేర్కొంది. ఇటీవల ఈ కమిషన్ విచారణను పూర్తి చేసింది. త్వరలోనే ప్రభుత్వానికి నివేదికను అందించనుంది. మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల ఆనకట్టలకు సంబంధించిన లోపాలు, వైఫల్యాలపై గతేడాది నుంచి విచారణ జరిపింది. బ్యారేజీల డిజైన్, నిర్మాణం, నాణ్యత, నిర్వహణ అంశాలపై విచారించింది. సాంకేతిక, ఆర్థిక, విధానపరమైన అంశాలపై ఇంజినీర్లు, ఉన్నతాధికారులు, ఇతరులను ప్రశ్నించింది. వారి నుంచి అఫిడవిట్లు తీసుకొని వాటి ఆధారంగా క్రాస్ ఎగ్జామినేషన్ చేసింది.

# నల్లమల డిక్లరేషన్ చారిత్రాత్మకం


» గిరిజనుల జీవితల్లో వెలుగులు నింపేది » వెయ్యికోట్లతో రాజీవ్ యువవికాస్ ప్రారంభం » డిప్యూటి సిఎం మల్లు భట్టి విక్రమార్క



అమ్రాబాద్,మే19
భూమి కోసం ఈ గడ్డపై పోరాటాలు జరిగాయని తెలంగాణ ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క తెలిపారు. ఈ రోజు దేశ చరిత్రలో సువర్ణాక్షరాలతో లిఖించదగినది అని అన్నారు. అచ్చంపేట నియోజకవర్గంలో ఇందిరా సౌర గిరిజల వికాసం పథకం ప్రారంభ బహిరంగ సభలో డిప్యూటీ- సీఎం ప్రసంగించారు. నల్లమల డిక్లరేషన్ సందర్భంగా భట్టి మాట్లాడుతూ..సంక్షేమం కోసం తెచ్చిన గొప్ప కార్యక్రమం ఇదని, అటవీ సంపద ఫలాలు పూర్తిగా గిరిజనులకే దక్కాలని చెప్పారు. నల్లమల డిక్లరేషన్ ద్వారా గిరిజన కుటుంబాలు అభివృద్ధి చెందుతాయని, భూములే కాదు వాటిని చదును చేసేందుకు నిధులు ఇస్తున్నామని తెలియజేశారు. కాంగ్రెస్ ప్రతి పైసా ప్రజలకే ఖర్చు చేస్తోందని, నిత్యం ప్రజల కోసం ఈ ప్రభుత్వం పని చేస్తోందని పేర్కొన్నారు. గిరిజనులు ఆత్మగౌరవంతో బతకాలనే ఈ కార్యక్రమం తెచ్చామని, తమపై చేసే అనవసర విమర్శలను కుట్రలగానే చూస్తామని అన్నారు. సంపద సృష్టిస్తాం.. సృష్టించిన సంపద పేదలకు పంచుతాం..ఇదే తమ నినాదమని భట్టి చెప్పారు. రూ.వెయ్యి కోట్లతో రాజీవ్ యువ వికాసం ప్రారంభి స్తున్నామని, జూన్ 2 న రాజీవ్ యువ వికాసం పత్రాలు కూడా ఇస్తామని స్పష్టం చేశారు. తెలంగాణ గడ్డపై దశాబ్దాలుగా ఉన్న దున్నేవాడిదే భూమి నినాదాన్ని ఇందిరా సౌర గిరి జిల్లా వికాసం వంటి పథకాల ద్వారా చట్టాలుగా అమలు చేస్తున్నామని భట్టి విక్రమార్క మల్లు అన్నారు.

మిగతాద్ది 2 లో

## తెలంగాణలో మరో నాలుగు రోజుల పాటు వర్షాలు




హైదరాబాద్:
బంగాళాఖాతంలో ఏర్పాడిన ద్రోణి, ఉపరితల ఆవర్తనం ప్రభావంతో మరో నాలుగు రోజులపాటు తెలంగాణ వ్యాప్తంగా వర్షాలు కురిసే అవకాశం ఉన్నట్లు వాతావరణ శాఖ వెల్లడించింది. సోమ, మంగళవారాల్లో అక్కడక్కడా తేలికపాటి వర్షాలు, మరికొన్ని చోట్ల మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశమున్నట్లు తెలిపింది. నేడు కామారెడ్డి, సంగారెడ్డి, వికారాబాద్, నారాయణ్‌పేట్, మహబూబ్‌నగర్, నాగర్ కర్నూల్, వనపర్తి, జోగులాంబ, గద్వాల్ జిల్లాల్లో ఉరుములు మెరుపులు, ఈదురుగాలులతో కూడిన మోస్తరు వర్షాలు, కొన్ని చోట్ల భారీ వర్షాలు కురిసే అవకాశమున్నట్లు పేర్కొంది.

2లో..

## గుల్జార్‌హౌస్ అగ్నిప్రమాదానికి అసలు కారణం ఇదే.. తేల్చేసిన అధికారులు



హైదరాబాద్:
గుల్జార్‌హౌస్ అగ్నిప్రమాదానికి ఏసీ కంప్రెషర్ పేలుడే కారణమని విచారణ అధికారులు నిర్ధారించారు. గ్రౌండ్ ఫ్లోర్‌లో ఉన్న ఏసీలోని కంప్రెషర్లు పేలడంతో ప్రమాదం జరిగినట్లు గుర్తించారు. కొన్ని రోజులుగా నిరంతరాయంగా ఏసీలను వినియోగించడంతో ఘటన చోటు చేసుకున్నట్లు అధికారులు తెలిపారు. గుల్జార్‌హౌస్ ప్రమాదానికి గల కారణాల్ని వెల్లడించారు. అధికారుల తెలిపిన వివరాల మేరకు.. గుల్జార్‌హౌస్ ప్రమాదానికి కారణంగా ఏసీ కంప్రెషర్లే. ఏసీ కంప్రెషర్లు పేలి పక్కనే ఉన్న ఎలక్ట్రికల్ మీటర్లకు మంటలు వ్యాపించాయి. ఫలితంగా గ్రౌండ్ ఫ్లోర్‌లో ఉన్న పలు ఏసీల్లో ప్రమాదం జరగడంతో దట్టంగా పొగకమ్ముకుంది. ఫస్ట్, సెకండ్ ఫ్లోర్‌లో దట్టంగా పొగకమ్ముకోవడంతో కుటుంసభ్యులు బయటకు వెళ్లేందుకు ప్రయత్నించారు. టెర్రస్ నుంచి బయటకు రాలేక కిందకు వచ్చేందుకు ప్రయత్నించారు. ఈ ప్రయత్నంలో భాగంగా మెట్ల మార్గం వైపు రావడంతో మంటలు భారీగా ఎగసిపడ్డాయి. దీంతో ప్రాణభయంతో లోపలే ఉండిపోయారు. ప్రమాదంపై సమాచారం అందుకున్న ఫైర్ సిబ్బంది వచ్చే సరికే అపస్మారస్థితిలోకి వెళ్లారు' అని చెప్పారు. కాగా, గుల్జార్‌హౌస్ అగ్నిప్రమాదంలో 17 మంది మృతి చెందగా పలువురికి గాయాలయ్యాయి.



## ప్రమాదస్థలిని ఎందుకు సందర్శించలేదు

» ప్రజల ప్రాణాలపై కూడా దృష్టి పెట్టరా
» సిఎం రేవంత్‌పై కెటిఆర్ విమర్శలు

హైదరాబాద్,మే19
అందాల పోటీలకే కాదు సామాన్య ప్రజలకు కడా రక్షణ కల్పించాలని మాజీ మంత్రి, బిఆర్ఎస్ ప్రెసిడెంట్ కెటిఆర్ అన్నారు. పాతబస్తీలోని గుల్జార్ హౌస్ అగ్ని ప్రమాద ఘటన నేపథ్యంలో కాంగ్రెస్ ప్రభుత్వంపై కెటిఆర్ ఫైరయ్యారు. అందాల పోటీల మీద పెట్టే ఖర్చు.. ప్రజల ప్రాణాలు కాపాడడానికి కూడా పెట్టాలని.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఘటనా స్థలానికి వచ్చి బాధితులను పరామర్శించాలని డిమాండ్ చేశారు.

మిగతాది 2లో

## కబ్జాదారుల పీడ వదిలించిన హైడ్రా

» డైమండ్ ఎస్టేట్ లే ఔట్‌లో ఆక్రమణల కూల్చివేత
» కోర్టు తీర్పు మేరకు చర్యలు తీసుకున్న అధికారులు




హైదరాబాద్,మే19
భాగ్యనగరంలో మరోసారి హైడ్రా కూల్చివేతలు కొనసాగాయి. హైదర్‌నగర్ లో ఉద్రిక్తతల నడుమ హైడ్రా కూల్చివేతలు జరిగాయి. ప్రభుత్వ భూమిలో అక్రమ నిర్మాణాలను హైడ్రా అధికారులు కూల్చివేసారు. దీంతో స్థానికులు, హైడ్రా సిబ్బందికి వాగ్వాదం నెలకొంది. హైదర్‌నగర్‌లో భారీగా పోలీసులు మోహరించారు. కూకట్‌పల్లి పరిధి హైదర్‌నగర్‌లోని డైమండ్ ఎస్టేట్ లేఅవుట్‌ను ఆక్రమణదారుల చెర నుంచి హైడ్రా విడిపించింది. ఇక్కడ ప్లాట్లను కొనుగోలు చేసిన 79 మంది బాధితులకు న్యాయం చేసింది. గత సంవత్సరం సెప్టెంబర్‌లో 79 మంది బాధితులకు ఈ స్థలం చెందుతుందని హైకోర్టు తీర్పునిచ్చింది.



## రోడ్ల కోసమే రూ.లక్షన్నర కోట్లు ఇచ్చినం:కేంద్ర మంత్రి బండి సంజయ్

» రోడ్ల కోసమే రూ.లక్షన్నర కోట్లు ఇచ్చినం
» తెలంగాణకు ఖర్చు చేసిన నిధులపై శ్వేతపత్రం విడుదలకు సిద్ధం
» బతికుంటే పరిహారం...చనిపోతే సంతాపంతోనే సరిపెట్టడం సరికాదు
» కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్

హైదరాబాద్:
తెలంగాణకు కేంద్ర ప్రభుత్వం ఏం చేసిందంటూ పదేపదే పనికిమాలిన ఆరోపణలు చేస్తున్న కాంగ్రెస్, బీఆర్ఎస్ నేతలకు రోడ్లు, రైల్వేల అభివృద్ధే నిదర్శనమని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ అన్నారు. రాష్ట్రానికి కేంద్రం ఇచ్చిన నిధులు, చేసిన అభివృద్ధిపై శ్వేతపత్రం విడుదల చేసేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు. ఇకనైనా విమర్శలు మానుకుని డెవలప్ మెంట్ కి సహకరించాలని కోరారు.

02



## సిద్దిపేటలో ఓ కుటుంబానికి చెందిన ఐదుగురు అదృశ్యం

సిద్దిపేట పట్టణం:
పట్టణంలోని ఖాదర్‌పుర వీధిలో నివసించే ఓ కుటుంబంలోని ఐదుగురు అదృశ్యమయ్యారు. శనివారం ఉదయం నుంచి వారు కనిపించట్లేదు.

02

## ప్రతి సోమవారం ఇందిరమ్మ ఇళ్లకు నిధులు విడుదల: పొంగులేటి



హైదరాబాద్:
ఇప్పటి వరకు 5,364 ఇందిరమ్మ ఇళ్లకు రూ.53.64 కోట్లు చెల్లించినట్లు మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. ఇందిరమ్మ ఇళ్లపై సమీక్ష అనంతరం ఆయన మాట్లాడారు. రాష్ట్రవ్యాప్తంగా ఇప్పటి వరకు 21,104 ఇళ్ల గ్రౌండింగ్ జరిగిందన్నారు. ప్రతి సోమవారం ఇందిరమ్మ ఇళ్లకు నిధులు విడుదల చేస్తామని వెల్లడించారు. బేస్‌మెంట్ పూర్తయిన 1,383 .. గోడలు కట్టిన 224 ఇళ్లకు రూ. 16.07 కోట్లు విడుదల చేసినట్లు చెప్పారు.

# సంపాదకీయం

## చీకటి వెలుగులు



ప్రపంచవ్యాప్తంగా ఎన్నో ఆలయాలు ఉన్నాయి. ఎన్నో మతాలు ఉన్నాయి. ఎన్నో ఆరాధనా పద్ధతులు ఉన్నాయి. ఆలయాల తొలి ఆనవాళ్లు క్రీస్తుపూర్వం పన్నెండువేల ఏళ్లనాటివి. దాదాపు అన్ని మతాలూ దైవభక్తిని ప్రబోధించేవే! జ్ఞానమార్గాన్ని బోధించిన మతాలు లేకపోలేదు గాని, జనాలను భక్తిపారవశ్యం ఆకట్టుకున్నంతగా జ్ఞానం ఆకట్టుకున్న దాఖలాలు తక్కువ. భాషలు పుట్టి, లిపులు ఏర్పడి, సమాచారాన్ని శిలల మీద, మట్టి పలకల మీద, లోహపు రేకుల మీద, ఆకుల మీద నిక్షిప్తం చేయడం మొదలుపెట్టిన తర్వాత గాని ప్రపంచంలో జ్ఞానవ్యాప్తి మొదలు కాలేదు. మనుషులకు అక్షరజ్ఞానం అబ్బిన తర్వాత తమకు తెలిసిన సమాచారాన్ని తమకు దొరికిన సాధనాలను ఉపయోగించుకుంటూ లిఖితపూర్వకంగా నిక్షిప్తం చేయడం మొదలుపెట్టారు. చరిత్రలో తొలినాటి రచనల ఆనవాళ్లు క్రీస్తుపూర్వం నాలుగో సహస్రాబ్ది నాటివి.మానవాళి జ్ఞానయానానికి అవి తొలి మైలురాళ్లు. భక్తిపారవశ్యం ఒకవైపు, జ్ఞానయానం మరోవైపు మానవాళి మనుగడను ఆది నుంచి నిర్దేశిస్తూనే ఉన్నాయి. సామాజిక, తాత్త్విక, శాస్త్ర, సాంకేతిక పురోగతికి ఎందరో జ్ఞానులు బాటలు వేశారు. లోకమంతటా తమ జ్ఞానకాంతులను ప్రసరించారు. వినువీథిలో ఒకవైపు సూర్యుడు సహా అసంఖ్యాక నక్షత్రాలు నిరంతరం వెలుగులను వెదజల్లుతున్నా, మరోవైపు చీకటి నిండిన కృష్ణబిలాలు కూడా ఉన్నాయి. అలాగే ఈ లోకంలో ఒకవైపు జ్ఞానులు ప్రసరించిన జ్ఞానకాంతులు ఉన్నా, మరోవైపు మౌఢ్యాంధకారం కూడా అంతే గాఢంగా ఉంది. మానవాళిలో మౌఢ్య నిర్మూలనమనేది ఇప్పటికీ నెరవేరని కలగానే మిగిలింది. 'మతములన్నియు మాసిపోవును/ జ్ఞానమొక్కటి నిలిచి వెలుగును' అని గురజాడ ఆకాంక్షించారు. ఇప్పటి పరిస్థితులను గమనిస్తే, ఆయన ఆకాంక్ష నెరవేరడానికి ఇంకెన్ని యుగాలు పడుతుందో చెప్పడం కష్టం.

ఆరాధించే వాటికి ఆలయాలను నిర్మించుకోవడం అనాది సంస్కృతి. దేవాలయాలను, ప్రార్థనాలయాలను నిర్మించుకున్న మనుషులు అక్కడితో ఆగిపోలేదు. ఆరాధ్య నటీనటులకు, నాయకులకు సైతం ఆలయాలను నిర్మించే స్థాయికి పరిణామం చెందారు. ప్రపంచంలో మౌఢ్యం శ్రుతిమించి మితిమీరిన కాలాల్లో సమాజాన్ని సంస్కరించడానికి ఎందరో సంస్కర్తలు ప్రయత్నించారు. జ్ఞానకాంతులతోనే మౌఢ్యాంధకారం పటాపంచలవుతుందని గ్రహించి, జ్ఞానవ్యాప్తికి కృషి చేశారు. ఒక తరం నుంచి మరో తరానికి జ్ఞానసంపదను అందించడానికి గ్రంథాలయాలను నెలకొల్పారు.ప్రపంచంలోని తొలి గ్రంథాలయం క్రీస్తుపూర్వం మూడో సహస్రాబ్దిలో ఏర్పడింది. ఇప్పటి సిరియాలోని టెల్ మార్దిక్ గ్రామంలో ఉందది. 'ది రాయల్ లైబ్రరీ ఆఫ్ ఎబ్లా' అనే ఈ గ్రంథాలయం తొలి జ్ఞాననిధి. ఇందులో ఇరవైవేల మట్టిపలకలపై ఉన్న రాతలు చెక్కుచెదరకుండా ఉన్నాయి. ఇది ద్విభాషా గ్రంథాలయం కావడం ఇంకో విశేషం. సుమేరియన్, ఎబ్లాయెట్ భాషలలో చిత్రలిపిలో రాసిన రాతలు ఆనాటి సామాజిక, వాణిజ్య, విద్యాపరమైన పరిస్థితులకు సాక్షీభూతంగా నిలిచి ఉన్నాయి. ఈ మట్టిపలకల్లో కొన్ని ఇప్పుడు సిరియాలోని డెమాస్కస్, అలెప్పో తదితర నగరాల్లోని మ్యూజియంలలో ఉన్నాయి. ప్రాచీనకాలంలో మన ఉపఖండ భూభాగంలోనూ నలంద, తక్షశిల విశ్వవిద్యాలయాల్లో గ్రంథాలయాలు ఉండేవి. ఇప్పుడు వాటి శిథిలావశేషాలు తప్ప ఆనాటి జ్ఞానసంపద ఏదీ మిగిలి లేదు. పురాతన గ్రంథాలయాలు ఏర్పడిన కాలంలోనే ప్రపంచవ్యాప్తంగా మూఢాచారాలు కూడా విస్తృతంగా ఉండేవి.ఆ తర్వాత కాలంలో చాలా మార్పులు జరిగాయి. జాన్ గూటెన్‌బర్గ్ రూపొందించిన ముద్రణ యంత్రం పుస్తకాల రూపురేఖలను మార్చేసింది. ఆధునిక పుస్తకాలకు అంకురారోపణ చేసింది. పారిశ్రామిక విప్లవ కాలంలో పుస్తకాల ముద్రణ పెరగడం మొదలైంది. వలస పాలనలు మొదలవడంతో ప్రజలకు బహుభాషా పరిచయం ఏర్పడి, సమాచార ఆదాన ప్రదానాలు ఊపందుకున్నాయి. బ్రిటిష్ హయాంలో మన దేశంలో నాటి కలకత్తా నగరంలో 'ఏషియాటిక్ సొసైటీ లైబ్రరీ' పేరుతో తొలి ఆధునిక గ్రంథాలయం 1781లో ఏర్పడింది. అప్పటికి సతీసహగమన దురాచారంపై ఇంకా నిషేధం విధించలేదు. మన తెలుగునేల మీద 1886లో తొలి ఆధునిక గ్రంథాలయాన్ని విశాఖపట్నంలో మంతిన సూర్యనారాయణమూర్తి నెలకొల్పారు. అప్పటికి కన్యాశుల్కం దురాచారం తీవ్రంగా ఉండేది. స్వాతంత్ర్యోద్యమ కాలంలోనే అయ్యంకి వెంకటరమణయ్య నేతృత్వంలో గ్రంథాలయోద్యమం కూడా మొదలైంది.దేశానికి స్వాతంత్ర్యం వచ్చాక అనేక మార్పులు జరిగాయి. ఎంతో అభివృద్ధి జరిగింది. ప్రజల్లో అక్షరాస్యత పెరిగింది. పత్రికలు, అధునాతన ప్రసార మాధ్యమాలు విస్తృతంగా అందుబాటులోకి వచ్చాయి. అయినా, జనాల్లో మౌఢ్యం పూర్తిగా అంతరించలేదు. ఇప్పటికీ మన దేశంలో గ్రంథాలయాల కంటే దేవాలయాలు, ప్రార్థనాలయాలే ఎక్కువ. వైజ్ఞానికాభివృద్ధి ఫలితంగా అందివచ్చిన సాంకేతికత సాధనాలను కూడా వ్యర్థవినోదానికి వినియోగించుకోవడంలో మన జనాలు అపార ప్రజ్ఞాధురీణులు. మౌఢ్య ప్రాబల్యం ఎంతగా పెరుగుతున్నా, జ్ఞానారాధకులు అంతరించిపోలేదు. అందుకు నిదర్శనమే కేరళలోని కాసర్‌గోడ్ జిల్లా కంబళూరులో వెలసిన పుస్తకాలయం. పుస్తకమే ఇందులోని దేవత. పుస్తకాలే ప్రసాదం. 'జ్ఞానమొక్కటి నిలిచి వెలుగును' అనే ఆకాంక్షను వెలిగించడానికి ఇదొక ఆశాదీపం.

# కబ్జాదారుల పీడ వదిలించిన హైడ్రా

మొదటిపేజీ తరువాయి

అయినా కబ్జాదారులు స్థలాన్ని ఖాళీ చేయకపోవడంతో బాధితులంతా హైడ్రాకు ప్రజావాణిలో ఫిర్యాదు చేశారు. ఈ క్రమంలో ప్లాట్‌లోని యజమానులను కూల్చివేతలను అడ్డుకునేందుకు ప్రయత్నించారు. సోమవారం తెల్లవారుజాము నుంచి హైడ్రా కూల్చివేతలు చేపట్టింది. భారీ పోలీసు బందోబస్తు నడుమ హైదర్‌నగర్‌లో కూల్చివేతలు చేస్తోంది. దాదాపు 20 ఏళ్లుగా కొనసాగుతున్న వివాదానికి హైడ్రా పరిష్కారం చూపినట్లు తెలుస్తోంది. తొమ్మిదిన్నర ఎకరాల విస్తీర్ణంలో ఉన్న 79 మంది ప్లాట్ల ఓనర్లు హైడ్రాకు మద్దతు తెలిపుతూ హర్షం వ్యక్తం చేస్తున్నారు. గత కొన్నేళ్లుగా హైదర్‌నగర్‌లో ఈ స్థలాన్ని ఆక్రమించి పార్కింగ్ పెట్టి డబ్బులు వసూలు చేస్తున్న పరిస్థితి. ఓ ప్రైవేటు- వ్యక్తి ఈ ఆక్రమణలకు పాల్పడటంతో ఆ స్థలం యజమానులు హైకోర్టును ఆశ్రయించారు. దాదాపు 20 ఏళ్లుగా బాధితులు పోరాటం చేస్తున్నారు. చివరకు హైకోర్టు ఆదేశాలతో హైడ్రా రంగంలోకి దిగింది. ఈ భూమికి సంబంధించి ఎనిమిది నెలల క్రితమే తీర్పు వచ్చినప్పటికీ ప్రైవేటు వ్యక్తి ఖాళీ చేయకపోవడంతో హైడ్రా రంగ ప్రవేశం చేసి కూల్చివేతలు చేపట్టింది. హైదర్‌నగర్ నుంచి మియాపూర్ వెళ్లే మార్గంలో కూల్చివేతలు కొనసాగాయి. చుట్టూ షెడ్లను నిర్మించి అక్రమ పార్కింగ్ ఏర్పాటు- చేశారు. ఈ స్థలం అంతా కూడా హెచ్‌ఎమ్‌డీఏ లే అవుట్‌కు చెందినది. ఈ విషయాన్ని హైడ్రా నిర్ధారించింది. హైడ్రా చీఫ్ రంగనాథ్ ఇటీవల హైదర్‌నగర్‌లో ఆక్రమణలకు గురైె స్థలం వద్దకు వచ్చి పరిశీలించారు. డాక్యుమెంట్లను పరిశీలించిన తర్వాత హైడ్రా సిబ్బంది ఈరోజు నేరుగా కూల్చివేతలు చేపట్టింది. కూల్చివేతల సమయంలో ఈ స్థలాన్ని ఆక్రమించిన వ్యక్తి హైడ్రా సిబ్బందిని అడ్డుకునేందుకు యత్నించాడు. అతడిని వెంటనే అదుపులోకి తీసుకుని కూల్చివేతలు కొనసాగిస్తున్నారు. హైడ్రాకు సంబంధించిన వందలాది మంది సిబ్బందితో హైడ్రా కూల్చివేతలు కొనసాగుతున్నాయి. జేసీబీల సహాయంతో పెద్ద ఎత్తున కూల్చివేతలు చేబడుతోంది.ఇటీవల కాలంలో హైడ్రా పోలీస్‌స్టేషన్ ఓపెన్ చేసిన తర్వాత మరింత దూకుడు పెంచింది. ఎక్కడైనా అక్రమ నిర్మాణాలు ఉన్నాయనే దానిపై తమ దృష్టికి వస్తే ఫిర్యాదులను స్వీకరించి విచారణ జరిపిన తర్వాత చర్యలు తీసుకుంటామని హైడ్రా చీఫ్ రంగనాథ్ చెబుతున్నారు. కూకట్‌పల్లి మండలం హైదర్‌నగర్ డివిజన్‌లోని సర్వే నెంబర్ 145లో 9 ఎకరాల 27 గుంటల స్థలంలో డైమండ్ ఎస్టేట్స్ లేఅవుట్ విస్తరించింది. ఇందులో మధ్యతరగతి ప్రజలు 79 మంది 2000 సంవత్సరంలో ప్లాట్లు- కొనుగోలు చేశారు. అనంతరం ఆ స్థలం తనదని శివ దుర్గాప్రసాద్ అనే వ్యక్తి మరి కొంతమందితో కలిసి ఆక్రమణకు పాల్పడ్డాడు. అనంతరం ప్లాట్ల యజమానులను స్థలంలోకి రాకుండా హైకోర్టు నుంచి స్టే తీసుకువచ్చారు. దీంతో బాధితులందరూ కోర్టుకు వెళ్లి 2024 సెప్టెంబర్‌లో స్థలాలను దక్కించుకున్నారు. న్యాయస్థానం ప్లాట్ల యజమానులకు అనుకూలంగా తీర్పు ఇచ్చినా కబ్జాదారులు స్థలాన్ని ఖాళీ చేయలేదు. బాధితులను లేఅవుట్‌లోకి రాకుండా అడ్డుకున్నారు. దీంతో వారంతా హైడ్రాకు ప్రజావాణిలో గోడును వెలిబుచ్చారు. ఈక్రమంలో హైడ్రా సోమవారం ఉదయం భారీ పోలీసు బందోబస్తు మధ్య అక్రమ నిర్మాణాల తొలగింపు చేపట్టింది. దీంతో ఎ÷-లాట్ల యజమానులు హర్షం వ్యక్తం చేస్తూ హైడ్రా అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు.

# ప్రమాదస్థలిని ఎందుకు సందర్శించలేదు

మొదటిపేజీ తరువాయి

పాతబస్తీలో ఆదివారం జరిగిన అగ్నిప్రమాదంలో ఒకే కుటుంబానికి చెందిన 17మంది ప్రాణాలు కోల్పోయారు. ఈ నేపథ్యంలో సోమవారం అగ్ని ప్రమాద ప్రదేశానికి వెళ్లి కెటిఆర్ పరిశీలించారు. ఈ సందర్భంగా బాధితులను ఓదార్చారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ.. ఈ కుటుంబంలో జరిగిన విషాద ఘటన ఇంకొకరికి జరగకుండా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలన్నారు. ఇంత పెద్ద అగ్ని ప్రమాదం జరిగినప్పుడు అంబులెన్స్‌లో ఆక్సిజన్ మాస్క్ లేకుండా, ఫైర్ ఇంజన్‌లో నీళ్ళు లేకుండా ఘటనా స్థలానికి రావడం వల్లనే మా కుటు-ంబ సభ్యులను కోల్పోయాం అని బాధితులు చెప్తున్నారని అన్నారు. పాతబస్తీలోని గుల్జార్ హౌస్ అగ్ని ప్రమాదంలో మరణించిన వారి కుటు-ంబాలకు రూ.5 లక్షలు కాదు.. రూ.25 లక్షల నష్ట పరిహారం ఇవ్వాలని కెటిఆర్ డిమాండ్ చేశారు. కాగా, ఈ ప్రమాదంపై స్పందించిన ప్రభుత్వం.. మృతుల కుటుంబాలకు ప్రభుత్వం తరఫున రూ.5 లక్షల చొప్పున పరిహారం ఇస్తామని డిప్యూటీ సీఎం భట్టి ప్రకటించారు.

# తెలంగాణలో మరో నాలుగు రోజుల పాటు వర్షాలు

మొదటిపేజీ తరువాయి

ఈ మేరకు ఆయా జిల్లాల్లో ఎల్లో అలర్ట్స్ జారీ చేసింది. వర్షాల కారణంగా ఎండ తీవ్రత తగ్గనుంది. పగటిపూట ఉష్ణోగ్రతలు ఐదు డిగ్రీల మేర తగ్గే అవకాశముంది.

### చురుగ్గా నైరుతి రుతుపవనాలు

బంగాళాఖాతం, అరేబియా సముద్రంలో నైరుతి రుతుపవనాలు మరింత వేగంగా విస్తరిస్తున్నాయి. రెండు మూడు రోజుల్లో దక్షిణ అరేబియా, మాల్దీవులు, కొమోరిన్ సహా బంగాళాఖాతంలోని మరిన్ని ప్రాంతాలకు విస్తరించనున్నాయి. మరోవైపు మధ్య మహారాష్ట్ర సహా కర్ణాటక, ఆంధ్రప్రదేశ్‌లోని రాయలసీమ వరకు 0.9 కి.మీ ఎత్తులో ఓ ఉపరితల ద్రోణి కొనసాగుతోంది. ఆగ్నేయ బంగాళాఖాతం నుంచి కోస్తాంధ్ర, రాయలసీమ మీదుగా కర్ణాటక వరకు మరో ద్రోణి కొనసాగుతోంది. వీటి ప్రభావంతో రానున్న 24 గంటల్లో కోస్తాంధ్ర, రాయలసీమ జిల్లాల్లో కొన్ని చోట్ల మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశముంది.

మరోవైపు అంచనా వేసిన సమయానికంటే ముందుగానే రుతుపవనాలు కేరళ తీరాన్ని తాకే అవకాశమున్నట్లు భారత వాతావరణశాఖ వెల్లడించింది. ప్రస్తుతం అండమాన్ నికోబార్ దీవుల్లో రుతుపవనాలు పూర్తిగా విస్తరించి ఉన్నాయి. తొలుత ఈ నెల 27న కేరళ తీరాన్ని తాకుతాయని ఐఎండీ అంచనా వేసింది. అయితే, కాస్త ముందుగా 24నే కేరళ తీరంలోకి ప్రవేశించి, జూన్ మొదటి వారంలోనే తెలంగాణలోకి ప్రవేశించే అవకాశాలు కనిపిస్తున్నాయి.

# సిద్దిపేటలో ఓ కుటుంబానికి చెందిన ఐదుగురు అదృశ్యం

మొదటిపేజీ తరువాయి

ఫోన్లను ఇంట్లోనే వదిలేసి వెళ్లారు. స్థానికులు, బంధువులు ఏదైనా ఊరికి వెళ్లారని అనుకొని ఊరుకున్నారు. కానీ, రెండ్రోజులైనా వారి జాడ తెలియకపోవడంతో పోలీసులకు ఫిర్యాదు చేశారు. వీరబత్తిని బాలకిషన్‌కు అప్పులు ఉన్నాయని, తనకు డబ్బులు ఇచ్చేవారు ఇవ్వకపోవడంతో వడ్డీలు కట్టలేక ఇంట్లో నుంచి వెళ్లిపోతున్నట్లు లేఖ రాసి పెట్టారని బంధువులు ఫిర్యాదులో పేర్కొన్నారు. బాలకిషన్ తండ్రి జనార్దన్, భార్య వరలక్ష్మి, కుమారుడు శ్రావణ్, కుమార్తెలు కావ్య, శిరీష కనిపించట్లేదని తెలిపారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టారు. అదృశ్యమైన వారి ఆచూకీ కనిపెట్టేందుకు ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేసి అన్ని కోణాల్లో దర్యాప్తు చేస్తామని ఏసీపీ మధు తెలిపారు.

## ఆరోగ్య సంరక్షణలో అగ్రగామిగా ఎపి

ఆరోగ్య సంరక్షణలో దేశంలోనే ఏపీని అగ్ర స్థానంలో నిలపాలన్నదే తన ఆకాంక్ష అని వైద్య ఆరోగ్యశాఖ మంత్రి శ్రీ సత్యకుమార్ యాదవ్ తెలిపారు. జన్యుపరంగా, వారసత్వంగా వస్తున్న వ్యాధులను ముందుగా గుర్తించడం చాలా ముఖ్యం అని అన్నారు. వ్యాధి నిర్ణారణ అయిన వారికి ప్రభుత్వం ఉచితంగా చికిత్స అందిస్తోందన్నారు. తలసీమియా, హిమోఫీలియా, సికిల్ సెల్ ఎనీమియా విభాగాల్లో మరింత అవగాహన కల్పించేందుకు రెండు రోజుల ఓరియెంటేషన్ నిర్వహిస్తామని మంత్రి సత్యకుమార్ చెప్పారు. విజయవాడలో పార్టీ కార్యాలయంలో వారధి గ్రీవియెన్స్ స్వీకరణలో మంత్రి సత్యకుమార్ మాట్లాడారు. ఆరోగ్య సంరక్షణలో దేశంలోనే ఏపీని అగ్ర స్థానంలో నిలపాలన్నదే నా ఆకాంక్ష. రాష్ట్రంలో 1900 మంది హిమోఫీలియా బాధితులున్నారు. 2100 మంది తలసీమియాతో, ఇదే సంఖ్యలో సికిల్ సెల్ ఎనీమియాతో బాధపడుతున్నారు. జన్యుపరంగా, వారసత్వంగా వస్తున్న ఈ వ్యాధిని ముందుగా గుర్తించడం చాలా ముఖ్యం.

# నల్లమల డిక్లరేషన్ చారిత్రాత్మకం

మొదటిపేజీ తరువాయి

తెలంగాణ గడ్డపై ఉన్న నినాదాలు చట్టాలుగా మారాలంటే మరో 20 ఏళ్లు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉండాలన్నారు. నల్లమల డిక్లరేషన్‌ను తూచా తప్పక పాటించి నాలుగు సంవత్సరాల్లో ఈ రాష్ట్ర గిరిజనులకు ఫలితాలు అందిస్తామని మరోసారి హామీ ఇచ్చారు. ఇందిరా సౌర గిరిజన వికాసం పథకం ప్రారంభం భారతదేశ చరిత్రలో సువర్ణ అక్షరాలతో లిఖించదగిన రోజు.. దేశంలోనే గర్వించదగిన గొప్ప కార్యక్రమమని కొనియాడారు. గత ప్రభుత్వంలో గిరిజనులు పంట పండించుకోవడానికి వెళితే మహిళలని చూడకుండా చెట్టు-కు కట్టేసి కొట్టారని.. పురుషులపై పోలీసు కేసులు నమోదు చేశారని ఆరోపించారు. రాష్ట్రం అభివృద్ధి చెంద వద్దని, ఫలితాలు ప్రజలకు అందవద్దని నిత్యం ప్రజల కోసం పనిచేసే ప్రభుత్వంపై ఒక మాట అన్న, కుట్ర చేసిన అది రాష్ట్ర ప్రజలపై కుట్రగానే భావిస్తామని భట్టి విక్రమార్క తెలిపారు. జూన్ 2న గిరిజన యువతకు రాజీవ్ యువ వికాసం స్వయం ఉపాధి పథకం ద్వారా 1000 కోట్లు మంజూరు చేయబోతున్నామని తీపి కబురు చెప్పారు. ఇది పేదల ప్రభుత్వం మన ప్రభుత్వం గుండెల్లో పెట్టు-కొని కాపాడుకోండని పిలుపునిచ్చారు.. ఇందిరా జల వికాసం ఆరంభం మాత్రమే కాబోయే రోజుల్లో అనేక సంక్షేమ పథకాలు అమలు చేయబోతున్నామని చెప్పారు. సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో యావత్ క్యాబినెట్ రాష్ట్ర ప్రజల సంక్షేమం కోసం పనిచేస్తుందని నల్లమల్ల సాక్షిగా మాట ఇచ్చారు. యంగ్ ఇండియా రెసిడెన్షియల్ పాఠశాలల ద్వారా ఓ ఉమ్మడి కుటుంబాన్ని, అద్భుతమైన సమాజాన్ని నిర్మించ బోతున్నామని తెలిపారు.

# రోడ్ల కోసమే రూ.లక్షన్నర కోట్లు ఇచ్చినం:కేంద్ర మంత్రి బండి సంజయ్

మొదటిపేజీ తరువాయి

పాతబస్తీ గుల్జార్ హౌస్ ప్రమాద ఘటన పట్ల తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. కరీంనగర్ రైల్వే స్టేషన్ ఆధునీకరణ పనులను పరిశీలించిన అనంతరం బండి మీడియాతో మాట్లాడారు. 'బీఆర్ఎస్, కాంగ్రెస్ ఆరోపణల్లో పస లేదు. నేషనల్?హైవేల కోసమే ఇప్పటివరకు రూ.లక్షన్నర కోట్లు ఇచ్చినం. రైల్వేల అభివృద్ధికి రూ.33 వేల కోట్లు ఖర్చు చేశాం. నిజానికి రాష్ట్ర ప్రభుత్వం కేంద్రానికి పూర్తిస్థాయిలో సహకరించడం లేదు.

విమర్శలకే పరిమితమవుతూ అభివృద్ధికి అడ్డంకిగా మారుతున్నారు. హైదరాబాద్ గుల్జార్ హౌస్ ఘటన మనసును కలిచివేసింది. మళ్లీ ఇలాంటివి రిపీట్ కాకుండా చర్యలు తీసుకోవాలి. బతికుంటే పరిహారం...చనిపోతే సంతాపంతోనే సరిపెట్టడం సరికాదు' అని పేర్కొన్నారు.

# యూట్యూబర్ జ్యోతి మల్హోత్రా కేసులో విస్తుపోయే నిజాలు

గూఢచర్యం కేసులో అరెస్టయిన హర్యానాకు చెందిన యూట్యూబర్ జ్యోతి మల్హోత్రా కేసులో విస్తుపోయే విషయాలు వెల్లడయ్యాయి. పహల్గాం ఉగ్రదాడి జరగడానికి కొన్ని నెలల ముందు ఆమె ఆ ప్రాంతాన్ని సందర్శించినట్లు దర్యాప్తులో తేలింది. అంతేకాదు అక్కడ వీడియోలు తీసినట్లు కూడా అధికారులు గుర్తించారు. ఆ వీడియోలను పాక్ ఏజెంట్ల తో పంచుకున్నట్లు భావిస్తున్నారు. దీనిపై అధికారులు మరింత లోతుగా దర్యాప్తు చేస్తున్నారు. పాకిస్థాన్‌కు సున్నితమైన సమాచారాన్ని చేరవేస్తున్నారన్న ఆరోపణలతో హర్యానాకు చెందిన ట్రావెల్ వ్లాగర్ జ్యోతి మల్హోత్రాను అధికారులు శనివారం అరెస్ట్ చేసిన విషయం తెలిసిందే. పాకిస్థాన్ ఐఎస్ఐతో సంబంధాలున్న న్యూఢిల్లీలోని పాకిస్థాన్ హైకమిషన్ ఉద్యోగి డానిష్‌తో జ్యోతి మల్హోత్రాకు సన్నిహిత సంబంధాలున్నట్లు- తెలిసింది. ఈ కేసు దర్యాప్తులో కీలక విషయాలు వెలుగులోకి వస్తున్నాయి. పహల్గాం ఉగ్రదాడికి దాదాపు మూడు నెలల ముందు ఆమె తరచూ జమ్ము కశ్మీర్‌లో పర్యటించినట్లు- కూడా అధికారులు గుర్తించారు. ఒకసారి చైనాకు కూడా వెళ్లొచ్చినట్లు- తేలింది. 'ఆపరేషన్ సిందూర్' అనంతరం నెలకొన్న ఉద్రిక్తతల సమయంలో ఆమె డానిష్‌తో టచ్‌లో ఉన్నట్లు- అధికారులు నిర్ధరించారు. జ్యోతిని అతడు ట్రాప్ చేసినట్లు- గుర్తించారు.

ట్రావెల్ వ్లాగర్ జ్యోతి.. 'ట్రావెల్ విత్ జో' పేరుతో యూట్యూబ్ ఛానెల్ నడుపుతోంది. కమిషన్ ఏజెంట్ల ద్వారా వీసా పొందిన జ్యోతి 2023లో పాక్‌ను సందర్శించింది. ఆమె ఎవరికీ అనుమానం రాకుండా పాక్ అధికారులకు సున్నితమైన సమాచారాన్ని చేరవేస్తున్నట్లు- తేలింది. ఈ కేసులో జ్యోతి మల్హోత్రా ట్రావెల్ వ్లాగర్‌తో కలిసి పని చేస్తున్నట్లు- గుర్తించారు. మరో ఐదుగురితో కలిసి ముఠాగా ఏర్పడి హర్యానా, పంజాబ్ నుంచి ఇన్ఫార్మర్లుగా వ్యవహరిస్తున్నట్లు- అధికారులు పేర్కొన్నారు. మన దేశంలోని కీలక ప్రాంతాలకు సంబంధించిన సున్నితమైన సమాచారాన్ని పాక్‌తో పంచుకున్నట్లు తేలింది. అంతేకాదు ఓ పాక్ ఇంటెలిజెన్స్ ఆపరేటివ్‌తో సన్నిహితంగా మెలుగుతున్నట్లు- కూడా తేలింది. అతడితో ఆమె అంతర్జాతీయ ట్రిప్‌కు కూడా వెళ్లింది. ఇండోనేషియాలోని బాలికి విహారయాత్రకు వెళ్లి వచ్చినట్లు- దర్యాప్తు అధికారులు తెలిపారు. జ్యోతిపై భారతీయ న్యాయ సంహితలోని సెక్షన్ 152 సహా పలు సెక్షన్ల కింద అభియోగాలు మోపారు. ఇక దర్యాప్తులో తాను తప్పు చేసినట్లు- జ్యోతి రాతపూర్వకంగా అంగీకరించినట్లు- సమాచారం. జ్యోతితోపాటు- మరో ఐదుగురి గుట్టు-ను కూడా అధికారులు బయటపెట్టారు. వారందరినీ అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు.

# కాంగ్రెస్ పాలనలో అభివృద్ధి కరువు..?

**- మీరు చేయని అభివృద్ధి పనులకు శిలఫలకలు మర్చితే ఎలా..?**

**- ఇప్పటి వరకు ధర్మపురి నియోజకవర్గం తట్టేడు మట్టి కూడా పోయలేదు..?**

**- బిఆర్ఎస్ మండల అధ్యక్షులు గోస్కుల జెలందర్**

**గొల్లపెల్లి (మన వెలుగు) మే 19 :** ధర్మపురిలో ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ప్రెస్ మీట్ లో మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ గురించి అనుచితంగా మాట్లాడడాన్నీ ఖండిస్తూ సోమవారం రోజున జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండల కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ నిర్వహించిన ప్రెస్ మీట్ లో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు గోస్కుల జలందర్ మాట్లాడుతూ నియోజక వర్గంలో కొప్పుల ఈశ్వర్ గెలుపు కొత్త కాదని, ధర్మపురి నియోజకవర్గ ప్రజల దీవెనలతో ఆరుసార్లు ఎమ్మెల్యే గెలిచారని, మా కంటే మీకే ఎక్కువ తెలుసు అని మీరు ప్రజలను తప్పుదోవ పట్టించి గెలిచారాని, ఏడ్చారని, తుడిసిరని, సానుభూతి తో గెలిచారని.లక్ష్మణ్ కుమార్ ప్రభుత్వం నిర్వహణపై అవగాహన లేక అజ్ఞానంతో మాట్లాడుతున్నారు.ఇప్పటివరకు కొప్పుల ఈశ్వర్ మీ గురించి గానీ మీరు చేస్తున్న వ్యవహారాల గురించి మాట్లాడలేదు ఎమ్మెల్యే గా ప్రజలు గెలిపించారు ఐదు సంవత్సరాలు ఏం చేస్తారో చేయండి ధర్మపురి నియోజక వర్గం ప్రజలు ఓట్లతో గెలిచిన మీరు ఒక్క అభివృద్ధి పనైనా చేశారా ఇగో తెచిన,ఇగో జీ.ఓ మంత్రిని కలిసిన మాట్లాడిన వినతి పత్రం ఇచ్చిన ఇవన్నీ వట్టి మాటలే కానీ లక్ష్మణ్ కుమార్ అభివృద్ధి మాటల్లో తప్ప చేతుల్లో కనిపించడం లేదన్నారు



ధర్మపురి నియోజకవర్గంలో ఒక తట్టెడు మట్టి కూడా పోయలేదు బిఆర్ఎస్ ప్రభుత్వంలో అభివృద్ధి పనులు ఎక్కడ ఆగిపోయాయో అక్కడి నుండి పనులు ఎందుకు జరపడం లేదు గతంలో బిఆర్ఎస్ ప్రభుత్వం లో కొప్పుల ఈశ్వర్ నిధులు మంజూరు చేస్తే చేతకాక మాపై నిందలా..? గొల్లపల్లి మండలం కేంద్రంలో కొప్పుల ఈశ్వర్ గురుకుల పాఠశాల శాశ్వత భవనం నిర్మాణానికి 17 కోట్లు మంజూరు చేసి శంకుస్థాపన చేస్తే, మీరు శిలాఫలకాన్ని మార్చి మీ పేరు పెట్టి మీరే మంజూరు చేసినట్లుగా చెప్పు కుంటున్నది మీరు కదా.విచిత్రం ఏమిటంటే లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ ధర్మపురి నియోజకవర్గం ఈ ఎండాకాలం లో ఒక్కరు కూడా నీళ్ళ కష్టాలు లేవని మాట్లాడుతుంటే హాస్యాస్పదంగా ఉందని.వారం రోజుల క్రితం వెల్గటూర్ మండలం లో శాఖపూర్ గ్రామంలో నీళ్ళు లేక జనం మొత్తుకుంటున్నారు.అది లక్ష్మణ్ కుమార్ వినబడడం లేదా..? నీళ్ళు లేవని, గ్రామంలో రాత్రి చీకటి గా ఉంది కరెంట్ బల్బులు కావాలని ప్రశ్నిస్తే పోలీసులు కేసులు పెడుతున్నారు.2018 లో కలెక్టర్ శరత్ పుణ్యమా అని అధికారంలోకి వచ్చావు అంటూ అడ్లూర లక్ష్మణ్ కుమార్ వాక్యానించడం హాస్యస్పదం మా కొప్పుల ఈశ్వర్ ఎమ్మెల్యే గెలుపు సరైనదే అని హైకోర్టు తీర్పు ఇచ్చిన తర్వాత కూడా హైకోర్టు తీర్పును వ్యతిరేకంగా అనేక సార్లు మాట్లాడినరు మీరు మొదటి సారి ఎమ్మెల్యే గా గెలిచారు అవగాహన లేదు కోర్టు ధిక్కారం అవుతుంది..!కొప్పుల ఈశ్వర్ అగ్రికల్చరల్ కాలేజీని స్తంభంపెల్లికి తీసుకువచ్చినట్టు ఒక జీవో కాపీని చూపిస్తే నేను దేనికి అంటే దానికి సిద్ధం అంటున్నరు కదా అగ్రికల్చరల్ కళాశాల రాకపోతే ప్రభుత్వం అడ్మిషన్ల కోసం నోటిఫికేషన్ ఎందుకు విడుదల చేసిందో లక్ష్మణ్ కుమార్ ప్రజలకు చెప్పాలని డిమాండ్ చేస్తున్నాం ఎన్నికల్లో ధర్మపురిలో గెలిచిన సంవత్సరం లోకి సివరేజ్ ప్లాంట్ ఏర్పాటు, డిగ్రీ కళాశాల తేలేకపోయారు, రెవెన్యూ డివిజన్ ఏర్పాటు బస్సు డిపో ఏర్పాటు ఎందుకు చేయలేదో లక్ష్మణ్ కుమార్ ధర్మపురి నియోజకవర్గ ప్రజలకు చెప్పాలి..! కొప్పుల ఈశ్వర్ ఎన్నికల ముందు చెగ్యాం ముంపు బాధితులకు 18 కోట్ల పరిహారం అందిస్తే దాన్ని మీ ఖాతాలో వేసుకుంటిరి కదా బిఆర్ఎస్ ప్రభుత్వంలో ఎస్సీ సామాజిక వర్గానికి సముచిత స్థానాన్ని కల్పిస్తూ కేసీఆర్ నిర్ణయాలు తీసుకుంటే ఈనాడు పెద్దపల్లి పార్లమెంటు సభ్యులు గడ్డం వంశీకృష్ణ దళితుడినందున కాళేశ్వరం లో జరుగుతున్న సరస్వతి పుష్కరాల సందర్భంగా ప్రోటోకాల్ పాటించకుండా అవమానించిన చరిత్ర మీ పార్టీ మీ ప్రభుత్వనికే దక్కుతున్నధని మాట్లాడినారు.ఇకనైనా మా కొప్పుల ఈశ్వర్ లక్ష్మణ్ కుమార్ విమర్శలు చేయడం మానుకొని హుందాగా వివరించాలని మాట్లాడినారు.ఈ కార్యక్రమం లో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు గోస్కుల జలందర్, బిఆర్ఎస్ పార్టీ మండల కోఆర్డినేటర్ బోయపోతు గంగాధర్, పాక్స్ చంధోలి చైర్మన్ గందె వెంకట మాధవ్ రావ్, మాజీ వైస్ ఎంపీపీ ఆవుల సత్యం, పాక్స్ వైస్ చైర్మన్ నవ్వ తిరుపతి,మాజీ సర్పంచ్ ల ఫోరమ్ మండల అధ్యక్షులు ఎరవేణి రమేష్, సోషల్ మీడియా మండల కన్వీనర్ కోమల్ల జలందర్, పార్టీలో వివిధ హోదా కల్గిన నాయకులు,మాజీ ప్రజాప్రతినిధులు భోజనపు శ్రీనివాస్,గోలి గంగారెడ్డి, ఎడమల మల్లారెడ్డి, పెంచాల తిరుపతి, మారం రాజశేఖర్, కలికోట సత్యం,గడ్డం మోహన్ రెడ్డి, బొడ్డు గోపాల్ రావ్, జోగులా మహేష్, ఎరవేణి కన్ను, జనుప లచ్చయ్య, కాల్వ మనోజ్ యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

# బి బి కే బీబీకే ఆధ్వర్యంలో క్రీడల నిర్వహణ అభినందనీయం

**గొల్లపెల్లి (మన వెలుగు) మే 19 :**



బిబికే ( భీమ్ రాజ్ పల్లి బొమ్మెన కుమార్ ) ట్రస్ట్ అండ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న క్రీడల నిర్వహణ అభినందనీయమని గొల్లపల్లి ఎస్ఐ సతీష్ అన్నారు. జగిత్యాల జిల్లా గొల్లపెల్లి మండలంలోని భీమ్ రాజ్ పల్లి గ్రామంలో గత ఐదు రోజుల నిర్వహిస్తున్న బి బి కే క్రికెట్ టోర్నమెంట్ లో విజయం సాధించిన విజేతలకు రాత్రి బహుమతులు ప్రధానం చేశారు. 8 జట్లు పాల్గొనగా భీమ్ రాజ్ పల్లి జట్టు విన్నర్ గా నిలిచింది. చివరి నిమిషంలో ఒక్క బంతిలో ఆరు పరుగులు తీసి జట్టును గెలిపించిన ఎనగందుల రూపేష్ ను ఎస్సై ప్రత్యేకంగా అభినందించారు. అలాగే దట్నూరు జట్టు రన్నర్ గా నిలిచింది. ఇరుజట్ల కెప్టెన్లు కంది మహేష్, నిశాంత్, మిగతా టీం ప్లేయర్లకు ఎస్ఐ సతీష్ చేతుల మీదుగా టోపీలను అందజేశారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ మారుమూల ప్రాంతమైన భీమ్ రాజు పల్లి గ్రామంలో బి బి కే ట్రస్ట్ పేరిట సామాజిక సేవలు, యువతను ప్రోత్సహించేందుకు క్రీడా పోటీలు నిర్వహించడం ట్రస్ట్ ఫౌండర్ బొమ్మన కుమార్ అభినందిస్తున్నామన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో నాడు ఆటలు పాటలు ఆహ్లాదకరమైన వాతావరణం ఉండేదని నేడు సెల్ ఫోన్, డ్రగ్స్ మాయలో పడి యువత పోటీలకు దూరంగా ఉంటున్నారు అన్నారు. ఇలాంటి క్లిష్టమైన పరిస్థితుల్లో యువతను ప్రోత్సహించేందుకు సామాజిక సేవలతో పాటు , క్రీడా పోటీలు నిర్వహించడం శుభ పరిణామం అన్నారు. ఇలాంటి క్రీడలను యువత సద్వినియోగం చేసుకున్నట్లయితే గ్రామీణ యువతకు క్రీడలు మానసిక శారీరకంగా దోహదం చేస్తాయన్నారు. యువత ఉత్సాహంగా పోటీల్లో పాల్గొని జిల్లా,రాష్ట్ర, జాతీయస్థాయిలో రాణించాలన్నారు. మారుమూల పల్లెల నుంచి ఎందరో క్రీడాకారులు రాణించారన్నారు. డ్రగ్స్ మాయలో పడి బతుకులు నాశనం చేసుకోకుండా భవిష్యత్తులో ఎదగాలన్నారు. బి బి కే ట్రస్ట్ అండ్ ఫౌండర్ బొమ్మన కుమార్ మాట్లాడుతూ గ్రామీణ యువతను క్రీడల్లో ప్రోత్సహించడానికి బి బి కే ఎప్పుడు అండగా ఉంటుందన్నారు. ట్రస్టు సేవలు ముందుకు తీసుకువెళ్ళడానికి సహకరిస్తున్న గ్రామ ప్రజలకు, యువతకు ధన్యవాదాలు తెలిపారు.లీడ్ ఇండియా ఫౌండేషన్ రాష్ట్ర స్థాయి శిక్షణ సామాన్వయ కర్త తాడూరి శ్రీనివాస ఆచార్య, జిల్లా కన్వీనర్ డాక్టర్ వంశీ కృష్ణ, మండల కన్వీనర్ తిరుపతి రావ్, కాంగ్రెస్ నాయకులు కిష్టం పేట రమేష్ రెడ్డి, ములకాల శ్రీనివాస్, మద్దూరి నవీన్, నర్సింహా రెడ్డి, రాజలింగ్, సింగారపు దొంగన్న, లచ్చయ్య, కంది సత్తయ్య, రఘపతి తదితరులు పాల్గొన్నారు.

# పకడ్బందీగా ఇంటర్ సప్లిమెంటరీ పరీక్షలు

**- సీఎస్ డి ఓల సమావేశం**

**- జిల్లా ఇంటర్ విద్య అధికారి తిరుమలపుడి రవికుమార్**

**నిజామాబాద్ ప్రతినిధి (మన వెలుగు) మే 19 :** 2024-25 విద్యా సంవత్సరం ఇంటర్మీడియట్ సప్లిమెంటరీ పరీక్షలను విజయవంతంగా నిర్వహించేందుకు ఇళ్ల కలెక్టర్ ఆధ్వర్యంలో ఇంటర్ బోర్డు రూపొందించిన నియమ, నిబంధనల మేరకు పకడ్బందీ ఏర్పాట్లు చేశామని జిల్లా ఇంటర్ విద్య అధికారి తిరుమలపుడి రవికుమార్ అన్నారు. మే 22వ తేదీ నుండి ప్రారంభం కానున్న పరీక్షల నిర్వహణ కోసం సోమవారం నిజామాబాద్ ప్రభుత్వ బాలుర (ఖిల్లా) జూనియర్ కళాశాలలో నిర్వహించిన చీఫ్ సూపరింటెండెంట్ లు, డిపార్ట్మెంటల్ అధికారుల సమావేశంలో ఆయన మాట్లాడారు. జిల్లా కలెక్టర్, అడిషనల్ కలెక్టర్ ఆధ్వర్యంలో ఇదివరకే అన్ని విభాగాల అధికారుల సమన్వయ సమావేశం నిర్వహించడం జరిగిందని అన్నారు. ప్రతి పరీక్షా కేంద్రంలో సీ.సీ. కెమెరాల నిఘాలోనే పరీక్షలు నిర్వహించేందుకు ఏర్పాటు చేశామని అన్నారు. చీఫ్ సూపరిన్టెండెంట్ లు, డిపార్ట్మెంటల్ అధికారులు ఖచ్చితంగా నియమ నిబంధనలను పాటిస్తూ పరీక్షలను సజావుగా నిర్వహించేందుకు సిద్ధం కావాలని అన్నారు. ఉదయం మొదటి సంవత్సరం పరీక్షలు, మధ్యాహ్నం రెండవ సంవత్సరం పరీక్షలు జరుగుతాయని అన్నారు.రాష్ట్ర ఇంటర్ బోర్డు కమిషనర్ ఆదేశాల మేరకు జిల్లాలో 36 సప్లిమెంటరీ పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేశామని అన్నారు. ప్రతి పరీక్షా కేంద్రంలో విద్యార్థులకు ఇబ్బందులు కలగకుండా మంచినీటి వసతి, మరుగుదొడ్లు, వైద్య సేవల నిమిత్తం ప్రాథమిక ఆరోగ్య సేవలు ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలియజేశారు. చీఫ్ సూపర్టెండెంట్ లు, అసిస్టెంట్



సూపరింటెండెంట్ లు, డిపార్ట్మెంటల్ అధికారులు సమన్వయంతో పని చేసి పరీక్షలను విజయవంతంగా పూర్తి చేసేందుకు కృషి చేయాలని అన్నారు. ప్రతి పరీక్షా కేంద్రం వద్ద 144 సెక్షన్ విధించడం జరుగుతుందని, పరీక్ష కేంద్రాన్ని క్షుణ్ణంగా పరిశీలించి తమ అధీనంలోకి తీసుకోవాలని ఆదేశించారు. పోలీస్ స్టేషన్ నుండి ప్రశ్నాపత్రాల బండిల్లను పోలీసు బందోబస్తు తో తీసుకువెళ్లిన తర్వాత పరీక్షా కేంద్రంలో ఖచ్చితంగా సీ.సీ. కెమెరాల ముందు మాత్రమే విప్పాల్సి ఉంటుందని అన్నారు. పరీక్షా కేంద్రంలో కేటాయించిన విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా ఫర్నిచర్ ను సమకూర్చుకోవాలని, అలాగే ప్రతి పరీక్షా కేంద్రంలో ఇన్విజిలేటర్ లను నియమించి వారికి శిక్షణ ఇచ్చే బాధ్యత సిఎస్, డిఓ లదేనని అన్నారు. మధ్యాహ్నం నిర్వహించే రెండవ సంవత్సరం పరీక్షల జవాబు పత్రాల బండిల్లను సాయంత్రం పోలీస్ స్టేషన్ లో నిక్షిప్తం చేసి మరుసటి రోజు ఉదయం తీసుకోవాలని అన్నారు. ఎలాంటి సమస్యలు ఎదురైనా నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని పరీక్షల నిర్వహణ కమిటీ తన ఆధ్వర్యంలో పనిచేస్తూ పరిష్కరించేందుకు కృషి చేస్తుందని అన్నారు. పరీక్షలు పూర్తయిన వెంటనే సమీపంలోని పోస్ట్ ఆఫీస్ లలో జవాబు పత్రాల బండల్ లను నిక్షిప్తం చేయాలని ఆదేశించారు. పరీక్ష కేంద్రాల్లో సెల్ ఫోన్ గాని ఇతర సాంకేతిక గాడ్జెట్ లను ఎవరు తీసుకురాకుండా చూసే బాధ్యత సిఎస్, డి ఓ.లదే బాధ్యతని అన్నారు. నిబంధనలను ఉల్లంఘించిన



సిబ్బంది, ఉద్యోగులపై ఇంటర్ బోర్డు ఆదేశాల మేరకు కఠినమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు. కాపీయింగ్ జరగకుండా పరీక్ష ప్రారంభం కు ముందుదగానే విద్యార్థులను తనిఖీ చేసి పంపాలని అన్నారు.

### హాల్ టికెట్ లను డౌన్లోడ్ చేసుకుని హాజరు కావచ్చు....

ఇంటర్ బోర్డు విద్యార్థుల హాల్ టికెట్లను ఇంటర్నెట్లో నిక్షిప్తం చేయడం జరిగిందని, ప్రైవేటు జూనియర్ కళాశాల ల ప్రిన్సిపాల్ లు హాల్ టికెట్ లు ఇవ్వకపోయినా విద్యార్థులు డౌన్లోడ్ చేసుకుని హాల్ టికెట్లతో పరీక్ష కేంద్రంలోకి వెళ్ళవచ్చని జిల్లా ఇంటర్ విద్యాధికారి స్పష్టం చేశారు. విద్యార్థుల ను ఇబ్బందులకు గురిచేయకుండా వెంటనే హాల్ టికెట్లు అందరికీ ఇవ్వాలని అన్ని ప్రైవేటు ప్రభుత్వ కళాశాల ప్రిన్సిపాల్ లను ఆదేశించారు. పరీక్షా కేంద్రంలోకి హాల్ టికెట్ పైన ప్రిన్సిపల్ సంతకం లేకపోయినా, స్టాంపు లేకపోయినా సి.స్, డి. వో.లు వారిని పరీక్ష కేంద్రంలోకి పంపాలని ఆదేశించారు.జిల్లా పరీక్షల నిర్వహణ కమిటీ సభ్యులు చిన్నయ్య, కనకమహాలక్ష్మీ, బాలుర ఖిల్లా కళాశాల ప్రిన్సిపాల్ కాలిక్ మాట్లాడుతూ పరీక్షల నిర్వహణ కు ముందు, పరీక్షలు జరుగుతున్నపుడు, పరీక్ష పూర్తైన తర్వాత చేపట్టాల్సిన చర్యలను క్షుణ్ణంగా వివరించారు.సమావేశంలో 36 పరీక్ష కేంద్రాల చీఫ్ సూపర్టెండెంట్లు, డిపార్ట్మెంటల్ అధికారులు, కస్టోడియన్లు, అసిస్టెంట్ చీఫ్ సూపర్డెంట్లు పాల్గొన్నారు.

# గొల్లపెల్లి మండలంలో పలు కుటుంబాలు పరామర్శించిన మాజీ మంత్రి



**గొల్లపెల్లి (మన వెలుగు) మే 19 :** జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలం దట్నూర్ గ్రామ వాస్తవ్యులు మాజీ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కాంపెల్లి హన్మాండ్లు చిన్నమ్మ ఇటీవలే మరణించగా వారిని కుటుంబ సభ్యులను, అగ్గిమల్ల గ్రామానికి చెందిన అంజయ్య ఇటీవల మరణించగా వారి కుటుంబ సభ్యులను, అదే గ్రామానికి చెందిన మహేష్ కు రోడ్డు ప్రమాదం జరిగి కాలు తీసేయ్యగా వారిని పరామర్శించి, కృతిమ కాలు కు నావంతు సహకారం అందిస్తాను అని మనో ధైర్యం ఇచ్చిన మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ వారి వెంట మండల బిఆర్ఎస్ పార్టీ మండల నాయకులు పాల్గొన్నారు

# సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ



**గొల్లపెల్లి (మన వెలుగు) మే 19 :** జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండల కేంద్రంలోని స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో సోమవారం

ఏర్పాటు చేసిన సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న ప్రభుత్వ విప్. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ ధర్మపురి శాసనసభ్యులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పాల్గొని 31,58,500 రూపాయల విలువ గల 102 చెక్కులను అర్హులైన లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# సుప్రీంకోర్టు మార్గదర్శకాల సామూహిక మధ్య వర్తిత్వ కేంద్రలు ఏర్పాటు

**- జిల్లా ప్రధాన న్యాయమూర్తి భరత లక్ష్మి**

**నిజామాబాద్ ప్రతినిధి (మన వెలుగు) మే 19 :** నిజామాబాదు నగరంలోని దుబ్బ రోడ్డులోగల ఇందూరు యువత స్వచ్ఛంద సేవా సంస్థ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సామూహిక మధ్యవర్తిత్వ కేంద్రాన్ని జిల్లా ప్రధాన న్యాయమూర్తి భరత లక్ష్మి చేతుల మీదుగా ప్రారంభించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు మార్గదర్శకాల మేరకు ఈ మధ్యవర్తిత్వ కేంద్రాలను ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కొంత మంది తటస్థ వ్యక్తులకు ఎంపిక చేసి వారికి శిక్షణ కల్పించి ఈ కేంద్ర నిర్వహణ భాదతను అప్పగించటం జరుగుతుందన్నారు. ఒక్కో కేంద్రంలో 5 చొప్పున కమ్యూనిటి మీడియేషన్ వాలంటిర్స్ ఉంటారని



వివరించారు. ప్రధానంగా ఈ మధ్యవర్తిత్వ కేంద్రం ద్వారా సామరస్య పూర్వకంగా సమస్యలను పరిష్కరించుకుంటారు. తగాదా పడే వ్యక్తులు నిష్పక్షపాత, తటస్థ మధ్యవర్తి ద్వారా ఐచ్ఛికంగా సహకరించుకుని వివాదాలు పరిష్కరించుకునే అవకాశం ఉంటుందన్నారు. అనంతరం ఇందూరు




యువత స్వచ్ఛంద సేవా సంస్థ ద్వారా చేస్తున్న సేవా కార్యక్రమాలను అభినందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి, సివియర్ సివిల్ జడ్జ్ జి.ఉదయ్ భాస్కర్ రావ్, ఇందూరు యువత స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షుడు మద్దుకూరి సాయిబాబు, సంస్థ ప్రతినిధులు, ఇతర మధ్యవర్తిత్వ కేంద్ర నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

# ఇంటర్ సప్లిమెంటరీ పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలి

**- జిల్లా అదనపు కలెక్టర్ బిఎస్ లత**

**జగిత్యాల (మన వెలుగు) మే 19 :**
జగిత్యాల జిల్లాలో ఇంటర్ సప్లిమెంటరీ పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని జగిత్యాల జిల్లా అదనపు కలెక్టర్ బిఎస్. లత అన్నారు. ఈనెల 22 నుండి 25 వరకు జరిగే ఇంటర్ సప్లమెంటరీ పరీక్షలపై సోమవారం వివిధ శాఖల అధికారులతో సోమవారం అదనపు కలెక్టర్ బిఎస్. లత సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పరీక్షల నిర్వహణకు అవసరమైన సహాయ సహకారాలు వివిధ శాఖల అధికారులు అందించాలన్నారు. విద్యుత్ శాఖ అధికారులు పరీక్ష కేంద్రాల్లో



నిరంతరాయంగా విద్యుత్ అందించేలా చర్యలు తీసుకోవాలని, విద్యుత్ సరఫరాలో అంతరాయం లేకుండా చూడాలని, పరీక్షలు సిసి కెమెరాల నిఘా నేతృత్వంలో జరుగుతాయన్నారు. పరీక్ష కేంద్రాల్లో విద్యార్థులకు అనారోగ్య సమస్య వస్తే తక్షణమే వారికి చికిత్స అందించేలా వైద్యశాఖ సిబ్బంది ఏర్పాట్లు చేయాలని డిఎంహెచ్వోను ఆదేశించారు. కళాశాలల్లో ఏలాంటి ప్రమాదాలు జరగకుండా ఫైర్ అధికారులు కళాశాలల యజమాన్యలకు సూచనలు చేయాలన్నారు. పరీక్షలు రాయడానికి గ్రామాల నుండి విద్యార్థులు వస్తారని వారికి ఏలాంటి ఇబ్బందులు కల్గకుండా ఆర్టిసి అధికారులు బస్సులు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. పరీక్షలు ప్రశాంత వాతావరణంలో జరిగేలా అన్ని చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ భీంరావు, ఇంటర్ పరీక్షల కన్వీనర్ బి.నారాయణ, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ వెలుగులు అందించండి..ఆర్టీసీ బస్సులు నిలపండి

**- పి ఓ డబ్ల్యు నాయకురాలు ఆదిలక్ష్మి**

**పినపాక (మన వెలుగు) మే 19 :**
అశ్వాపురం మండలం లోని మల్లెల మడుగు పంచాయతీ చింతకుంట లో విద్యుత్ సౌకర్యం తో పాటు ఆర్టీసీ బస్సులు ఆపేలా చూడాలనీ కోరుతూ సోమవారం కొత్తగూడెం కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణిలో పి ఓ డబ్ల్యు ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ కి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా నాయకురాలు పెదగొని ఆదిలక్ష్మి మాట్లాడుతూ జిల్లా పరిధిలోని అశ్వాపురం మండలం మల్లెలమడుగు



గ్రామపంచాయతీ పరిధిలోని చింతకుంటలో ఆదివాసీలు మరియు గిరిజనేతరులు సుమారు 50 కుటుంబాల వరకు నివసిస్తున్నారని ఆదివాసీలు ఎక్కువగా ఉన్న ఇక్కడ విద్యుత్ సౌకర్యం లేక చీకట్లోనే జీవించాల్సి వస్తోందన్నారు. దయచేసి చింతకుంట కు విద్యుత్ సౌకర్యం కల్పించాలి అదేవిధంగా చింతకుంట ఆర్టీసీ రిక్వెస్ట్ స్టాఫ్ ను ఏర్పాటు చేయాలని కోరారు మణుగూరు ఆర్టీసీ డిపో బస్సులు ఆపడం లేదనీ పిల్లాపాపలతో ప్రయాణాలకు చాలా ఇబ్బంది పడుతున్నారని. దయచేసి మణుగూరు డిపో ఆర్టీసీ డిఎం ఇక్కడ గిరిజన బిడ్డల పరిస్థితులు ఆలోచించి చింతకుంట గ్రామం వద్ద బస్సులు నిలిపే విధంగా తగు చర్యలు చేపట్టాల్సిందిగా జిల్లా కలెక్టర్ ని కోరినట్లు ఆమె తెలిపారు. చింతకుంట గ్రామస్తులు సుందర్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల స్కాలర్ షిప్ లు విడుదల చేయాలి

**- అఖిల భారతీయ విద్యార్థి పరిషత్**

**నిజామాబాద్ ప్రతినిధి (మన వెలుగు) మే 19 :**
ఇంజినీరింగ్ కళాశాలల్లో ఫీజులు పెంచడాన్నినిరసిస్తూ, స్కాలర్ షిప్ లు విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ నాయకులు సోమవారం నగరంలోని ఎన్టీఆర్ చౌరస్తాలో ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం



చేశారు.ఈ సందర్భంగా ఏబీవీపీ ఇందూర్ విభాగ్ కన్వీనర్ కైరి శశిధర్ మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులను మోసం చేస్తోందని, ఇప్పటికే విద్యార్థులకు స్కాలర్ షిప్ లు రాక ఎంతో మంది విద్యార్థులు చదువుకు దూరమవుతున్నారన్నారు. అయినప్పటికీ 2050 ఫీజులను పెంచుతూ పేద విద్యార్థులను చదువుకు దూరం చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు.కార్యక్రమంలో విభాగ్ సోషల్ మీడియా కన్వీనర్ సునీల్, నగర కార్యదర్శి బాలకృష్ణ, యోగేశ్, సిద్దు, హేమంత్, రంజిత్, దుర్గాదాస్, రాజకుమార్, దినేశ్ తదితరులు పాల్గొన్నారు.

# మద్యం సేవించి వాహనం నడిపిన కేసులో ఒకరికి 4 రోజులు జైలు శిక్ష

**జగిత్యాల (మన వెలుగు) మే 19 :**
జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఆదేశాల మేరకు గొల్లపల్లి ఎస్ఐ సతీష్ తమ సిబ్బందితో కలిసి డ్రంక్ అండ్ డ్రైవ్ పరీక్షలు నిర్వహిస్తున్న సమయంలో ఆళ్ళ రవీందర్ (45) వెలుగు మట్ల గ్రామానికి వ్యక్తి మద్యం సేవించి వాహనం నడుపుతూ పట్టుబడగా , అతని పై డ్రంక్ అండ్ డ్రైవ్ కేసు నమోదు చేసి స్పెషల్ జ్యుడీషియల్ మేజిస్ట్రేట్ ఆఫ్ సెకండ్ క్లాస్ జి. కరుణాకర్ ముందు హాజరుపరుచగ అతనికి 4 రోజులు జైలు శిక్ష విధించడం జరిగింది.గొల్లపల్లి ఎస్.ఐ సతీష్ గారు మాట్లాడుతూ.. మద్యం సేవించి వాహనాలు నడపడం వలన వారు ప్రమాదాలను ఎదుర్కొనడమే కాకుండా ఇతరుల ప్రాణాలకు హాని కలిగించడం జరుగుతుంది, కావున దీనిని తీవ్రంగా పరిగణిస్తూ అందరూ ట్రాఫిక్ రూల్స్ పాటిస్తూ వాహనాలు నడపాలని లేకపోతే కఠిన చర్యలు తప్పవని సూచించారు.


# గ్రీవెన్స్ డే - బాధితుల సమస్యల పరిష్కారానికి చర్యలు

**- బాధితులకు సత్వర న్యాయం జరిగేలా చూడాలని అధికారులకు ఆదేశం**



**జగిత్యాల (మన వెలుగు) మే 19 :**
అనేక రకాల సమస్యలతో పోలీసులను ఆశ్రయించే బాధితులకు సత్వర న్యాయం చేసే విధంగా చర్యలు తీసుకోవడమే గ్రీవెన్స్ డే ముఖ్య లక్ష్యమని జిల్లా ఎస్పీ అన్నారు.ప్రతి సోమవారం ప్రజల సౌకర్యార్థం నిర్వహించే గ్రీవెన్స్ డే లో బాగంగా సోమవారం జిల్లా పోలీసు కార్యా లయంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన 18 మంది అర్జీదారులతో ఎస్పీ స్వయంగా కలసి వారి సమస్య లను తెలుసుకున్నారు. సంబంధిత అధికారులతో ఫోన్ ద్వారా మాట్లాడి, ఫిర్యాదుల పూర్తి వివరాలు సమర్పించా లని అధికారులను ఆదేశించారు. గ్రీవెన్స్ డే లో వచ్చే ఫిర్యాదులను సాధ్యమైనంత త్వరగా పరిష్కరించడంతో పాటు పెండింగులో లేకుండా ఎప్పటికప్పుడు చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. బాధితుల యొక్క ప్రతి ఫిర్యాదును ఆన్ లైన్ లో పొందుపరుస్తూ నిత్యం పర్యవేక్షణ చేస్తున్నట్లు తెలిపారు.

# ఘనంగా చిన్నారుల ఉపనయనం



**పరిగి: 95 న్యూస్ మే 19**
పరిగి బ్లాక్ వన్ అధ్యక్షులు, శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి ఆలయ చైర్మెన్ సిద్ధాంతి పార్థసారథి పంతులు మనుమలు అవ్యాస్, దేవర్ష్ ల ఉపనయనం కార్య క్రమము నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డిసిసి ప్రధాన కార్యదర్శి హనుమంతు ముదిరాజ్,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పాలాది శ్రీనివాస్ గుప్త ,అభిరాం పంతులు , బొంరాస్ పేట్ కోఆపరేటివ్ సొసైటీ చైర్మెన్ జయకృష్ణ ,కిషన్ పంతులు తదితరులు పాల్గొన్నారు.

# రిపోర్టర్ అబ్బాస్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్



**కాచిగూడ మే 15 (95 న్యూస్ )**
రిపోర్టర్ అబ్బాస్ జన్మదిన సందర్భంగా అంబర్పేట్ ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ టిఆర్ఎస్ నాయకుడు మధుసూదన్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి జన్మదిన వేడుకలు జరుపుకున్నారు ఈ సందర్భంగా కాలేరు వెంకటేష్, మధుసూదన్ రెడ్డి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని వారు అన్నారు

# ప్రతి ఒక్కరికి మంచి ఆరోగ్యాన్ని అందించడమే ప్రభుత్వ లక్ష్యం

**- క్షయ వ్యాధిగ్రస్తులకు పోషకాహార కిట్ల పంపిణీ**

**పినపాక (మన వెలుగు) మే 19 :**




అశ్వాపురం మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్ర పరిధిలో ప్రస్తుతం క్షయ వ్యాధి మందులు వాడుతున్న బాధితులకు పోషకాహార కిట్‌లను సోమవారం డాక్టర్ సంకీర్తన ఆధ్వర్యంలో అశ్వాపురం ఆరోగ్యం కేంద్రం నందు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ సంకీర్తన మాట్లాడుతూ టి.బి వ్యాధిని సకాలంలో గుర్తించి మందులు వాడితే పూర్తిగా నయమయ్యే జబ్బు అని, సరైన పోషక విలువలతో కూడిన ఆహారం తీసుకోవాలని సూచించారు. ప్రభుత్వం ఉచితంగా మందులతో పాటు ఆరు నెలల పౌష్టికాహారం అందిస్తుందని తెలిపారు. ప్రతీ పోషకాహార కిట్టులో మూడు కిలోల గోధుమ పిండి, 1.5 కి లోల కందిపప్పు, 250 మిల్లీ లీటర్ల నూనె, ఒక కేజీ పల్లీలు ఉంటాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో క్షయ (టీబి) సూపర్వైజర్ రాజు, వైద్య సిబ్బంది పద్మ, పుష్పావతి తదితరులు పాల్గొన్నారు.

# ఐదు క్వింటాళ్ల రేషన్ బియ్యం పట్టివేత

**కుల్కచర్ల :95న్యూస్ మే 19**
అక్రమంగా నిల్వ ఉంచిన ఐదు క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని సీజ్ చేసిన ఘటన కుల్కచర్ల పోలీస్ స్టేషన్ పరిధిలో ఘటన చోటుచేసుకుంది.సోమవారం కుల్కచర్ల ఎస్ఐ రమేష్ తెలిపిన వివరాల ప్రకారం..చౌడాపూర్ మండల కేంద్రంలో నమ్మదగిన సమాచారం మేరకు చంద్రశేఖర్ గోదాంలో కుల్కచర్ల పోలీసులు తనిఖీలు చేయగా అక్రమంగా నిల్వ ఉంచిన రేషన్ బియ్యాన్ని పట్టు పడటం జరిగింది.ఆ బియ్యాన్ని సిజ్ చేసి అతనిపై కేసు నమోదు చేసి అట్టి బియ్యాన్ని సివిల్ సప్లై అధికారులకు అప్పజెప్పినట్లు తెలిపారు.ఈ సందర్భంగా ఎస్ఐ రమేష్ మాట్లాడుతూ..అక్రమంగా రేషన్ బియ్యాన్ని కొన్న ,నిల్వ ఉంచిన పోలీసులకు వెంటనే సమాచారం ఇవ్వాలని అట్టి వ్యక్తులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు.



# టి.ఆర్.ఆర్ మెడికల్ క్యాంపును ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలి

**నస్కల్ గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శ్రీధర్**



**పరిగి:95 న్యూస్ మే 19**
పరిగి శాసనసభ్యులు టి.రామ్మోహన్ రెడ్డి పటాన్ చెర్ టీ. ఆర్.ఆర్ జనరల్ హాస్పిటల్ లో మెడికల్ క్యాంపుకు సంబంధించిన కరపత్రాలను నస్కల్ గ్రామంలో ప్రజల దగ్గరకు వెళ్ళి క్యాంప్ యొక్క విశేషాలను తెలియ చేశారు.శ్రీధర్ మాట్లాడుతూ...వివిధ అనారోగ్య సమస్యలకు ఉచిత వైద్యము కు సంబంధించి ఈరోజు ఉదయం ఎనిమిది గంటలకు నస్కల్ గ్రామానికి ఉచిత బస్సు ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. ఉచిత ప్రయాణము, ఉచిత భోజన సౌకర్యం కల్పించబడును.ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకొనగలరని తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# గుల్జార్‌హౌస్ వద్ద ఘటనపై నివేదిక ఇవ్వండి.. మానవహక్కుల సంఘం ఆదేశం

హైదరాబాద్: గుల్జార్ హౌస్ సమీపంలో జరిగిన అగ్నిప్రమాద ఘటనపై రాష్ట్ర మానవహక్కుల సంఘం స్పందించింది. ఘటనను సుమోటోగా స్వీకరించిన కమిషన్ ఛైర్మన్.. కేసును విచారించాలని ప్రభుత్వాన్ని ఆదేశించారు. భవన భద్రత, విద్యుత్ నిర్వహణపై మీడియాలో కథనాలు రావడంతో కమిషన్ స్పందించింది. 17 మంది మృతిపై జూన్ 30లోగా నివేదిక సమర్పించాలని సీఎస్‌తోపాటు హైదరాబాద్ సీపీ, అగ్నిమాపక డీజీ, టీఎస్ఎస్పీడీసీఎల్ చీఫ్ ఇంజినీర్లకు ఆదేశాలు జారీ చేసింది. చార్మినార్ పరిధి గుల్జార్‌హౌస్‌లో జరిగిన భారీ అగ్నిప్రమాదంలో 17 మంది మృతి చెందిన సంగతి తెలిసిందే. మృతుల్లో ఎనిమిది మంది




చిన్నారులున్నారు. ఆదివారం ఉదయం భవనం మొదటి అంతస్తులో మంటలు చెలరేగాయి. మంటల్లో చిక్కుకున్న కొందరిని అగ్నిమాపక సిబ్బంది రక్షించి ఉస్మానియా, యశోద (మలక్‌పేట), డీఆర్డీవో అపోలో ఆస్పత్రులకు తరలించి చికిత్స అందించారు.

# ప్రజావాణికి 104 ఫిర్యాదులు



**నిజామాబాద్ ప్రతినిధి (మన వెలుగు) మే 19 :**
ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు అధికారులకు సూచించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 104 ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను కలెక్టర్ తో పాటు, అదనపు కలెక్టర్లు అంకిత్, కిరణ్ కుమార్, జెడ్పీ సీఈఓ సాయాగౌడ్, నగర పాలక సంస్థ కమిషనర్ దిలీప్ కుమార్, డీపీఓ శ్రీనివాస్, ఏసీపీ వెంకటేశ్వర్ రెడ్డిలకు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. కాగా, ఫిర్యాదులను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.



# మహాభారతంలో కృష్ణుడి పాత్రచేయాలని ఉంది

## నటుడు జూనియర్ ఎన్టీఆర్ మనోగతం

జూనియర్ ఎన్టీఆర్ పెద్ద ప్రాజెక్టులతో ఫుల్ బిజీగా ఉన్నాడు. దేవర మూవీతో మంచి హిట్ అందుకున్న ఆయన.. ఇప్పుడు ప్రశాంత్ నీల్ డైరెక్షన్ లో భారీ సినిమా చేస్తున్నాడు. డ్రాగన్ అనే పేరు పరిశీలనలో ఉంది. ప్రస్తుతానికి షూటింగ్ జరుగుతోంది. తర్వత దేవర-2, ఆ తర్వాత నెల్సన్ తో మూవీ ఉండొచ్చు. ఎన్టీఆర్ అంటే నటనకు మారుపేరు. ఎలాంటి పాత్రలో అయినా ఒదిగిపోవడం ఆయనకు చాలా సులువు. ఎన్టీఆర్ నటనను ఎంతో మంది డైరెక్టర్లు మెచ్చుకున్నారు. ఇప్పటికే ఎన్నో వైవిధ్య భరితమైన పాత్రల్లో నటించి మెప్పించాడు ఎన్టీఆర్. అలాంటి నటన కనబరిచే ఎన్టీఆర్ డ్రీమ్ రోల్ ఏంటో చాలా మందికి తెలియదు. ఎన్టీఆర్ కు ఉన్న ఒకే ఒక్క డ్రీమ్ రోల్ మహాభారతంలో కృష్ణుడి పాత్ర చేయడం. ఆ విషయంలో గతంలో కూడా బయటపెట్టాడు ఎన్టీఆర్. దర్శక ధీరుడు రాజమౌళి మహాభారతం సినిమాను తీస్తానని గతంలోనే ప్రకటించాడు. కాకపోతే దానికి చాలా సమయం పడుతుందన్నాడు. ఒకవేళ జక్కన్న ఈ మూవీ తీస్తే అందులో ఎన్టీఆర్ డ్రీమ్ రోల్ లో నటిస్తాడేమో చూడాలి. ప్రస్తుతానికి ప్రశాంత్ నీల్ సినిమాతో ఫుల్ బిజీగా గడిపేస్తున్నాడు జూనియర్. మొన్ననే ట్రిబుల్ ఆర్ కాన్సర్ట్ లో పాల్గొని వచ్చాడు. ఇప్పుడు కర్ణాటకలో డ్రాగన్ షూటింగ్ లో పాల్గొంటు-న్నాడు.



# శిల్పా శిరోద్కర్‌కు కొవిడ్ పాజిటివ్

తాను కొవిడ్ బారిన పడినట్టు బాలీవుడ్ నటి శిల్పా శిరోద్కర్ తెలిపారు. సోషల్ మీడియా వేదికగా పోస్టు పెట్టారు. జాగ్రత్తగా ఉండాలని, మాస్కులు తప్పనిసరిగా ధరించాలని అభిమానులకు విజ్ఞప్తి చేశారు. శిల్ప త్వరగా కోలుకోవాలని పలువురు అభిమానులు, నెటిజన్లు కామెంట్లు పెడుతున్నారు. 'కొవిడ్ జర్నీ మళ్లీ మొదలైందా?' అంటూ సందేహం వ్యక్తం చేస్తున్నారు. సింగపూర్, హాంకాంగ్, థాయ్‌లాండ్..తదితర దేశాల్లో ఇటీవల కొవిడ్ కొత్త కేసులు ఎక్కువగా నమోదు కావడం గమనార్హం. మహేశ్‌బాబు సతీమణి నమ్రతా శిరోద్కర్ సోదరి శిల్పా శిరోద్కర్. ఈ బాలీవుడ్ నటి 'బ్రహ్మ' సినిమాతో టాలీవుడ్‌లో అడుగుపెట్టారు. పలు హిందీ సీరియళ్లలో కీలక పాత్రలు పోషించిన ఆమె 'బిగ్‌బాస్ 18' (హిందీ) కంటెస్టెంట్.



# హిట్‌జోడీ తెరపై మరోసారి?

బాలీవుడ్‌లో హిట్ జోడీగా ప్రేక్షకులను అలరించారు కథానాయకుడు షారుక్ ఖాన్ , రాణీ ముఖర్జీ. 'కుఛ్ కుఛ్ హోతా హై', కభీ ఖుషీ కభీ ఘమ్', 'చల్తే చల్తే', 'కభీ అల్విదా నా కెహ్నా' లాంటి చిత్రాల్లో నటించి ప్రేక్షకులను మెప్పించారీ జంట. ఇప్పుడు ఈ ఇద్దరూ మరోసారి ఆ మ్యాజిక్‌ను సృష్టించేందుకు సమాయత్తమవుతున్నారు. షారుక్ ఖాన్ ఆయన కుమార్తె సుహానా ఖాన్ ప్రధాన పాత్రల్లో నటిస్తున్న చిత్రం 'కింగ్'. యాక్షన్ కథా నేపథ్యంలో సిద్ధార్థ్ ఆనంద్ రూపొందిస్తున్నారు. తాజాగా ఈ సినిమాలో రాణీ ముఖర్జీ ప్రత్యేక పాత్రలో మెరవనున్నట్లు సమాచారం. ఇందులో సుహానాకు తల్లి పాత్రలో ఆమె కనిపించనున్నట్లు తెలుస్తోంది. ప్రస్తుతం ఈ ప్రాజెక్టు విషయమై రాణితో చర్చలు చేస్తుంది చిత్రబృందం. దీనికి ఆమె సానుకూలంగా స్పందించినట్లు సమాచారం. ఈ చిత్రానికి సంబంధించిన పూర్తి వివరాలను త్వరలో అధికారికంగా ప్రకటించేందుకు సన్నాహాలు చేస్తున్నట్లు చిత్ర సన్నిహిత వర్గాలు తెలిపాయి.


# థియేటర్ యజమాన్యాలతో ఎగ్జిబిటర్ల విభేదాలు

## జూన్ 1నుంచి థియేటర్ల బంద్ ఆలోచన

తెలుగు రాష్ట్రాల్లో జూన్ 1 నుంచి థియేటర్లు బంద్ చేయాలని సినీ ఎగ్జిబిటర్లు నిర్ణయించారు. రెంటల్ బేసిస్‌లో సినిమాలు ప్రదర్శించలేకపోవడంతో ఎగ్జిబిటర్లు ఈ నిర్ణయం తీసుకున్నారు. తమకు పర్సంటేజీ రూపంలో చెల్లిస్తేనే సినిమాలు ప్రదర్శిస్తామని ఎగ్జిబిటర్లు స్పష్టం చేశారు. తెలుగు ఫిలిం ఛాంబర్‌లో ఆదివారం ఏర్పాటు- చేసిన సమావేశానికి నిర్మాతలు దిల్ రాజు, సురేశ్ బాబుతోపాటు- 60 మంది ఎగ్జిబిటర్లు హాజరయ్యారు. చాలా రోజులుగా పర్సంటేజీలపై ఎగ్జిబిటర్లు, డిస్ట్రిబ్యూటర్లకు మధ్య చర్చ నడుస్తోంది. రెంటల్ పద్దతిలో సినిమాలు ప్రదర్శించడం సాధ్యం కాదని ఓ వైపు ఎగ్జిబిటర్లు అంటుండగా.. మరోవైపు వారికి పర్సంటేజీలు ఇవ్వలేమని డిస్ట్రిబ్యూటర్లు అంటున్నారు. ఈ వ్యవహారం నిర్మాతలకు ఇబ్బందిగా మారుతోంది. ఈ క్రమంలో ఎగ్జిబిటర్ల జాయింట్ మీటింగ్‌లో పర్సంటేజీ, ప్రభుత్వ విధానాలపై చర్చించారు. నిర్మాతలకు ఇందుకు సంబంధించిన ఓ లేఖ రాయాలని సమావేశంలో తీర్మానించారు.

# మరింత వేగంతో ప్రభాస్..

## హను, సందీప్ రెడ్డి వంగాల మూవీస్ అప్డేట్




వరుస పాన్ ఇండియా సినిమాలతో బిజీగా ఉన్నాడు ప్రభాస్. ఇప్పటికే 'రాజా సాబ్'షూటింగ్‌ను పూర్తి చేసి రీసెంట్‌గా వెకేషన్‌కు వెళ్లాడు. ఈ మధ్యనే హైదరాబాద్‌కు తిరిగి రావడంతోనే 'రాజా సాబ్'డబ్బింగ్ పనులు మొదలుపెట్టాడట.డైరెక్టర్ మారుతి ఈ చిత్రాన్ని రూపొందిస్తుండగా, ప్రభాస్ కెరీర్‌లో ఫస్ట్ టైమ్ హారర్ జానర్‌లో నటిస్తుండడంతో ఆసక్తి నెలకొంది. త్వరలోనే టీజర్ రిలీజ్‌కు ప్లాన్ చేస్తున్నట్టు తెలుస్తోంది.ఇప్పటికే విడుదలైన ప్రభాస్ లుక్స్ సినిమాపై అంచనాలు పెంచాయి. నిధి అగర్వాల్, మాళవిక మోహనన్ హీరోయిన్స్‌గా నటిస్తున్న ఈ చిత్రంలో సంజయ్‌దత్ కీలకపాత్ర పోషిస్తున్నారు. పీపుల్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్‌పై టీజీ విశ్వ ప్రసాద్ నిర్మిస్తున్నారు.మరోవైపు హను రాఘవపూడి రూపొందిస్తున్న చిత్రాన్ని కూడా పూర్తి చేసే పనిలో ఉన్నాడు ప్రభాస్. ఇప్పటికే కొంత భాగం షూటింగ్ పూర్తవగా, ఈ వారంలో నెక్ట్స్ షెడ్యూల్ స్టార్ట్ కానుంది. ఈ షెడ్యూల్‌లో ప్రభాస్‌తో పాటు ముఖ్య పాత్రధారులంతా పాల్గొనబోతున్నారని తెలుస్తోంది.దాదాపు నలభై ఐదు రోజులపాటు ఈ షెడ్యూల్?ని ప్లాన్ చేసుకున్నారట. ఈ షెడ్యూల్‌తో ప్రభాస్ పోర్షన్ ఆల్మోస్ట్ కంప్లీట్ అయ్యే చాన్స్ ఉందని సమాచారం. ఇమాన్వీ హీరోయిన్‌గా నటిస్తున్న ఈ చిత్రాన్ని మైత్రీ మూవీ మేకర్స్ సంస్థ నిర్మిస్తోంది. ఇక వీటి తర్వాత సందీప్ రెడ్డి వంగా డైరెక్షన్‌లో తెరకెక్కనున్న'స్పిరిట్'సినిమాను కూడా అతి త్వరలో ప్రారంభించేలా ప్రభాస్ ప్లాన్ చేస్తున్నాడు.



# త్వరలోనే నంది అవార్డుల పునరుద్దరణ

## చిత్ర పరిశ్రమ అభివృద్ధికి చర్యలు తీసుకుంటాం

## మంత్రి కందుల దుర్గేశ్ వెల్లడి




ఆంధ్రప్రదేశ్‌లో రాబోయే రోజుల్లో సినిమా పరిశ్రమ అభివృదంది కోసం అవసరమైన ప్రణాళికలు సీఎం చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ నేతృత్వంలో రచిస్తున్నామని ఏపీ పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కందుల దుర్గేష్ అన్నారు. భైరైవం ట్రైలర్ విడుదల కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా దుర్గేశ్ మాట్లాడుతూ.. ఏపీలో అద్భుతమైన అందాలున్నాయి. ఇక్కడ సినిమా షూటింగ్‌లు జరుగుతున్నాయి. ఇంకా మౌలిక సదుపాయాలను అభివృద్ధి చెందాల్సి ఉంది. దానికి సంబంధించి స్టూడియోల నిర్మాణం, డబ్బింగ్, రీరికార్డింగ్ థియేటర్లు నిర్మించడానికి అవసరమైన మద్దతు ఇవ్వడానికి పాలసీ తెచ్చే ఆలోచనలో ప్రభుత్వం ఉంది. రాబోయే రోజుల్లో హైదరాబాద్ మాదిరిగానే విశాఖపట్నం అభివృద్ధి చేస్తాం అని అన్నారు. చాలాకాలంగా మూలన పడిపోయిన నంది అవార్డులను పునరుద్ధరిస్తాం. అతి తర్వలో ఆ అవార్డులకు సంబంధించి ప్రకటన ఇస్తాం. పరిశ్రమకు చెందిన ముఖ్యమైన నిర్మాతలు, దర్శకులు, నటులతో సమావేశం ఏర్పాటు చేయనున్నట్లు వెల్లడించారు. నూటికి నూరు శాతం సినిమా పరిశ్రమ అభివృద్ధికి కృషి చేస్తాం అని అన్నారు. ఇదిలావుంటే భైరవం' సినిమాతో తెలుగు ప్రేక్షకులను పలకరించేందుకు వస్తున్నానని నటి అదితి శంకర్ అన్నారు. బెల్లంకొండ సాయి శ్రీనివాస్, నారా రోహిత్, మంచు మనోజ్ ప్రధాన పాత్రల్లో నటించిన చిత్రం 'భైరవం'. విజయ్ కనకమేడల దర్శకుడు. కె.కె.రాధామోహన్ నిర్మించారు. ఈ సినిమాలో మరో ఇద్దరు కథానాయికలుగా ఆనంది, దివ్య పిళ్లై నటించారు. మే 30న ఈ చిత్రం ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ సందర్భంగా నిర్వహించిన ట్రైలర్ లాంచ్ ఈవెంట్‌లో అదితి శంకర్ మాట్లాడారు.

# కృష్ణ కుటుంబం నుంచి మరో నటుడు

## తెరంగేట్రానికి సిద్దంగా రమేశ్ బాబు తనయుడు జయకృష్ణ

సూపర్ స్టార్ కృష్ణ కుటుంబం నుంచి మరో నటుడు అరంగేట్రం చేయబోతున్నాడు. పెద్ద కుమారుడు, రమేష్‌బాబు తనయుడు జయకృష్ణ హీరోగా పరిచయం కానున్నారని, గత కొంతకాలంగా వార్తలు చక్కర్లు కొడుతున్న విషయం తెలిసిందే. తాజాగా సోషల్ మిడియాలో జయకృష్ణకు సంబంధించిన ఓ ఫొటో షూట్ బయటకు రావడంతో ఆ వార్తలకు మరింత బలం చేకూరింది. బ్లాక్‌సూట్‌లో మెస్మరైజింగ్‌లో లుక్‌లో కనిపించిన ఫొటోలు ఇప్పుడు వైరల్ అవుతున్నాయి. కాగా జయకృష్ణ లండన్‌లో నటనలో ప్రొఫెషనల్ -ట్రైనింగ్ తీసుకున్నాడు. అయితే తాజాగా జయకృష్ణను తెలుగు చిత్రసీమలో ఆవిష్కరించేందుకు దర్శకుడు సిద్ధం అయ్యాడు. ఆర్‌ఎక్స్ 100', 'మంగళవారం' లాంటి చిత్రాలతో బోల్డ్ డైరెక్టర్‌గా గుర్తింపు తెచ్చుకున్న అజయ్ భూపతి దర్శకత్వం జయకృష్ణ ఎంట్రీ ఇవ్వనున్నట్లు- సమాచారం. వైజయంతీ మూవీస్, ఆనంది ఆర్ట్స్ ఈ ప్రాజెక్ట్‌ను సంయుక్తంగా నిర్మించనున్నాయి. అంటే ఈ భారీ ప్రాజెక్ట్‌ను ఇద్దరు ప్రముఖ నిర్మాతలు సంయుక్తంగా నిర్మించనున్నారని తెలుస్తోంది. అయితే అజయ్ భూపతి మాత్రం ప్రస్తుతం 'మంగళవారం 2'తో బిజీగా ఉన్నప్పటికీ, జయకృష్ణ డెబ్యూ సినిమాను కూడా త్వరలో సెట్స్‌పైకి తీసుకెళ్లే ఆలోచనలో ఉన్నాడట. కాగా ఈ సినిమా కథ యాక్షన్, ఎమోషన్ తో యువతను ఆకర్షించేలా ఉంటుందని అంటున్నారు. అంతే కాదు మహేష్ బాబు ఈ ప్రాజెక్ట్‌ను దగ్గరుండి చూస్తూ, కొన్ని నిర్మాణ అంశాల్లో కీలక సలహాలు ఇస్తున్నాడని